



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 8 జూలై 2025 పేజీలు 12

## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను

# సత్వరమే పరిష్కరించాలి

● జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ● జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 200 ఆర్జీలు




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారు సమస్య పరిష్కారం కోసం తిరిగి అదే సమస్య విన్నవించకుండా హెచ్ఓడి లు కృషి చేయాలన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 74 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 37, ట్యాక్స్ సెక్షన్, హౌసింగ్ విభాగాలకు 7 చొప్పున, విజిలెన్స్ విభాగానికి 5, ఇంజనీరింగ్ విభాగానికి 4, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగానికి 3, ఫైనాన్స్ 2, లీగల్, ఎల్.డబ్ల్యూ.ఎస్, అడ్మిన్, యు.బి.డి, యు.సి.డి విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదు అ ందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 126 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 55, శేరిలింగంపల్లి జోన్ లో 28, సికింద్రాబాద్ జోన్ లో 27, ఎల్బీనగర్ జోన్ లో 9, చార్మినార్ జోన్ లో 6, ఖైరతా బాద్ జోన్ లో ఒక ఫిర్యాదు అందింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ లు రఘు ప్రసాద్, వేణుగోపాల్, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, గీత రాధిక, మంగతాయారు, సిసీపీ శ్రీనివాస్, సి ఈ సహదేవ్ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సిసిపి గంగాధర్, బి వెంకన్న, ప్రదీప్, రంజిత్, అసిస్టెంట్ అడ్వర్టైజ్మెంట్ అధికారి దుర్గన భాను, అసిస్టెంట్ ఎస్టేట్ మేనేజర్ ఉమ ప్రకాశ్, యు బి డి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, విద్యుత్ ఈ ఈ మమత, యుసిడి పిడి దేవేందర్ రెడ్డి, ఈ ఈ లేక్స్ నారాయణ, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, హౌసింగ్ ఈ ఈ లు పి.వి రమణ, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు మహిళలు

# సద్వినియోగం చేసుకోవాలి

### పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : స్వయం శక్తి తో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయుతనదించేందుకు గొప్ప పథకం మహిళ శక్తి పథకం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.మహిళ శక్తి వేడుకలలో భాగంగా వివేకానంద నగర్ లోని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో జరిగిన కూకట్ పల్లి పట్టణ మహిళా సమాఖ్య సర్కిల్- 24 పరిధిలోని కూకట్ పల్లి (పార్ట్), వివేకానంద నగర్ ,హైదర్ నగర్ ,ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు సభ్యులతో జరిపిన సమావేశంలో డీసీ గంగాధర్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్ కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ మహిళ శక్తీ స్కిమ్ చాలా గొప్ప స్కీమ్ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటిమంది మహిళలను కోటీశ్వర్లు చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. మహిళ శక్తి స్కిమ్ పెట్రల్ బంక్ఎ,లక్ట్రికల్ బస్, సోలార్ యూనిట్స్, కిచెన్, క్యాటరింగ్ వంటివి మొదలుగు వాటిలో లబ్ది పొందుచు అని అన్నారు. గ్రూప్ సభ్యులకు 1 నుండి 20 లక్షల వరకు రుణ సదుపాయం కలదు అని అన్నారు. వ్యక్తిగత రుణాలు 3 లక్షల నుండి 3.50 లక్షల వరకు లభించును అని, బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు పొందవచ్చునని తెలియచేసారు. ప్రతి ఒక్క మహిళా కూడా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాలు సదుపాయం పొంది అభివృద్ధి చెందాలి అని అన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రతి అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళలు కూడా అందిపుచ్చుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన గొప్ప పథకం ఇందిరా మహిళ శక్తి పథకం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వాళ్ల కుటుంబాలకు ఆసరాగా నిలబడడానికి వాళ్ల కాళ్లపై నిలబడడానికి ఆర్థిక స్వాలంభన కొరకై ఇందిరా మహిళ శక్తి పథకం ఎంతగానో తెలియచేసారు. .ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్,పోతుల రాజేందర్ , ఎండి ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్ , సిఓ లు పాపయ్య గౌడ్, ముస్తఫా , సుజాత స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గోవధ నిషేధ చట్టం కోసం పార్లమెంట్‌లో ఒత్తిడి తెస్తా

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పార్లమెంట్ లో గోవధ నిషేధ చట్టం కోసం ఒత్తిడి తెస్తానని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, దేశోద్దారక భవన్ లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నమో మిషన్ వందే గౌమాతరం సంస్థలో తెలంగాణకు చెందిన కీర్చిపల్లి రాజు యూఎస్ఎ ఎంపవర్‌మెంట్ వింగ్‌కు వ్యవస్థాపక సభ్యుడు, అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై రాజును అభినందించి మాట్లాడారు. గో అందరిత సేంద్రియ ఉత్పత్తులతోనే దేశానికి పునర్వైభవం వస్తుందని, గో ఉత్పత్తులపై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. సేంద్రియ వ్యవసాయం అభివృద్ధి చెందాలని, వ్యవసాయానికి పూర్వ వైభవం తీసుకు రావాలన్నారు. కొన్ని దేశాలలో రసాయనాలు లేకుండా కూరగాయలు, పంటలు పండిస్తున్నారని అన్నారు. రసాయన ఎరువులతో వాతావరణం కూడా కలుషితం అయ్యిందన్నారు. గోవులను పెంచితే పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని అన్నారు. దేశంలో గో ప్రధాన్యత తగ్గి నప్పటి నుంచి అనేక కొత్త కొత్త రోగాలు సంక్రమిస్తున్నాయని అన్నారు. సేంద్రియ వ్యవసాయం తగ్గి రసాయన ఎరువులు పెరిన ప్పటినుంచి మనిషి ఆరోగ్యంతో పాటు పర్యావరణం దెబ్బ తినడం ప్రారంభం అయ్యిందన్నారు. గో ఉత్పత్తులు ఆరోగ్యానికి చేస్తాయని అనేక పరిశోధనలో వెళ్లడయ్యిందని అన్నారు. కీర్చిపల్లి రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పదవి దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో సంస్థ కో-ఫౌండర్ కవిత హైందవి, గో మఠ మిషన్ చైర్మన్ మాధ్వి రాజ్, సుధాకర్, జిల్లపల్లి అంజి, వైబవ్, సూర్య నటుడు పూర్ణ చందర్, సాయి, చింటు, భరత్ గౌడ్, సుదర్శన్, సూర్య, మంజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్ జి-బ్లాకులో బోర్‌వెల్ పనులు ప్రారంభం

## అజారుద్దీన్ నిధులతో చేపట్టిన పనులు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ జి-బ్లాకులో బోర్‌వెల్ పనులను కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. కాలనీలోని జి-16/ఎ పార్కులో ఈ బోరుబావి పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు మహమ్మద్ అజారుద్దీన్ తన నిధుల నుండి కేటాయించినట్లు మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు పతాప్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అజారుద్దీన్ కుమారుడు మహమ్మద్ అసద్ ఆదివారం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని రిగ్ ఆన్‌చేసి బోరు తవ్వకం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సమితి కార్యవర్గ సభ్యులు, కాలనీలోని సీనియర్ కాంగ్రెస్ నేతలు, డివిజన్ మహిళా అధ్యక్షులు, మహిళా నేతలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకలకు రండి

## అరవింద్‌రెడ్డిని ఆహ్వానించిన సాయిబాబా దేవాలయం కమిటీ



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బాలాజీనగర్ కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం రోజున జరుగనున్న గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొనాలని ఆలయ కమిటి చైర్మన్ ముడుపు సందీప్‌రెడ్డి బిఎన్‌రెడ్డినగర్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆలయ కమిటి సభ్యులతో కలిసి అరవింద్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు కృష్ణగౌడ్, కృష్ణ, సంక్షేమ సంఘం సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో బంగారు బోనం ఎత్తనున్న సీహెచ్ ప్రీతి రెడ్డి

## బోనాల గోడ పత్రిక ఆవిష్కరణ



చార్మినార్, మేజర్ న్యూస్:ఈ నెల 20 వ తేదీన బోనాల పండుగ రోజున శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో బంగారు బోనం మల్లా రెడ్డి విద్యా సంస్థ వైస్ చైర్మన్ డాక్టర్ సిహెచ్ ప్రీతిరెడ్డి సమర్పించనున్నారు. ఇదిలావుంటే బోనాల ఉత్సవాలలో పాల్గొనాలని డాక్టర్ ప్రీతిరెడ్డి ని ఆలయ అధ్యక్షులు పొన్న వెంకట రమణ, వైస్ చైర్మన్ శ్రీ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గోల్కొండ నవీన్, ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, కార్యదర్శి భాను యాదవ్, ఉమ్మడి దేవాలయాల కమిటీ సభ్యుడు అక్షయ్ యాదవ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ ప్రతినిధులతో కలిసి బోనాల ఉత్సవాల బ్రౌచర్ ను ప్రీతి రెడ్డి ఆవిష్కరించారు. పాతబస్తీ అలియాబాద్ మేకల్ బండ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ఈ నెల 20 వ తేదీన అంగరంగ వైభవంగా జరుగనున్న బోనాల ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ మల్లా రెడ్డి విద్యా సంస్థ వైస్ చైర్మన్ డాక్టర్ సిహెచ్ ప్రీతిరెడ్డి ని ఆలయ కమిటీ అధ్యక్షులు పొన్న వెంకట రమణ బృందం మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ బోనాల ఉత్సవాల బ్రౌచర్ ను ప్రీతి రెడ్డి ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 20 వ తేదీనా బోనాల పండుగ రోజున శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి బంగారు బోనం సమర్పించనున్నట్లు ప్రీతి రెడ్డి పేర్కొన్నారుఅలాగే ప్రస్తుత రేషన్ కార్డు లలో చేర్పులు, మార్పుల కోసం 32339 దరఖాస్తులు అందాయని, అందులో 16942 ఆమోదించబడ్డాయని, 13345 దరఖాస్తులు ఇన్స్పెక్టర్ల వద్ద, 394 తహసీల్దార్ వద్ద, 616 డి ఎస్ ఓ వద్ద, పెండింగ్ లో ఉన్నాయని, అవసరం అయితే జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహకారం తీస్కొని విచారణ చేసి ఇవి కూడ త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మీర్ మహమ్మద్ అలీ, రామ్నాసత్పురా డివిజన్ అధ్యక్షులు జాకేర్ హుస్సేన్ పాల్గొనడం జరిగినది.

# పేరుగాంచిన క్రిమినల్‌ను అరెస్టు చేసిన గోల్కొండ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పేరుగాంచిన క్రిమినల్ అబిడ్స్ కట్టెలమండికి చెందిన మహ్మద్ ముజాహిద్ ఖురేషి(31) ఓ ఇంటి తాళాలను విరగ్గొట్టి,డబ్బులను,బంగారు ఉంగరాన్ని తస్కరించి,పరారీ అయిన నిందితుడిని సోమవారం గోల్కొండ పోలీసులు అరెస్టు చేసినట్లు ,తప్పించుకుని తిరుగుతున్న ఈ నిందితుడిమీద నగరంలోని పలు పోలీస్‌స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదు అయినట్లు టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోల్కొండ ఇన్‌స్పెక్టర్ పి. సైదులు,డి.ఐ. రాజేంద్రప్రసాద్‌తోకల్సి అరెస్టు అయిన క్రిమినల్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

# నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి : మాజీ డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పెన్నిధి అని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 2,10,500 రూపాయల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# ఘనంగా కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం పార్టీ నాయకులు కార్యక ర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియో జక వర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరే షన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భ ంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్య కర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయ కులు, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అభి మా నుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపు కున్నారు. అన ం తరం పలు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది.





# అక్రమాలకు అడ్డుకట్ట వేయని కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పార్కులు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, రోడ్లు ఆక్రమించుకొని, అక్రమా అనుమతుల, పూర్తి ఆధారాలతో నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలు పర్యాయాలు ఫిర్యాదులు చేసిన కమిషనర్ పట్టించుకోలేదన్నారు. నోటీసులు జారీచేసి చర్యలు తీసుకోకుండా అక్రమార్కులకు సహకరించడంపై ప్రస్తుత కమిషనర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సోమవారం అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) రాధిక గుప్తాకు ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్లో ప్రజలకు చెందిన ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, రోడ్ల నందు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రస్తుత కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమని అన్నారు. ముఖ్యంగా బాచుపల్లి బంధం కుంట నందు విజన్ కన్స్ట్రక్షన్ చెరువులో తప్పుడు అనుమతులు తీసుకోవడమే కాకుండా, నిర్మాణంపై ఫిర్యాదు మేరకు నోటీసులు ఇచ్చి ఆరు నెలలు గడిచిన చర్యలు శూన్యమని తెలిపారు. బాచుపల్లి బ్లాక్ డైమండ్ కాలనీలో రెండు పార్కుల కబ్జాలపై, సాయి నగర్ ఫ్రీడమ్ పార్క్ ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై ప్రస్తుత కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా, అక్రమ నిర్మాణదారులకు సహకరించడంపై మున్సిపల్ కమిషనర్ పై చర్యలు చేపట్టి, ప్రజా ఆస్తుల్లో అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకుని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, తిలోక్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి సమాజం కోసం ముందడుగు వేయాలి

**చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ :మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్ అన్నారు. సోమవారం జైలు కార్యాలయంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందంతో కలిసి ముందడుగు లోగో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో యువత చెడు మార్గాలకు వెళ్లకుండా, మంచి మార్గం వైపు నడిచేలా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ముందడుగు విభాగాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. గ్రామస్థాయిలో యువతకు సమాజంపై, హక్కులపై అవగాహన కల్పిస్తూ వారి సమస్యలు వారు పరిష్కరించుకునేలా మన వంతు కృషిచేయాలన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ముందడుగు టీషర్ట్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, మహిళా చైర్మన్ డా. స్రవంతి, మహిళా అధ్యక్షురాలు గీతానంద్, జాతీయకార్యవర్గసభ్యులు కొమటి రమేశ్ బాబు, జి. హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

**- శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగంలో 27న.. ఆదివారం జరుగును**



హైదరాబాద్ మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాలకు చెందిన బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను ఈ నెల 27న.. శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో నిర్వహిస్తున్నామని.. బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తెలియజేసింది. సోమవారం పంజాగుట్ట సర్కిల్‌లోని కేంద్ర కార్యాయంలో జరిగిన సమావేశంలో.. సంఘం ఛైర్మన్ సి.సుధాకర్, అధ్యక్షుడు సీ ప్రభాకర్ రావులు మాట్లాడుతూ.. గత పంతొమ్మిది సంవత్సరాల నుంచి తాము ప్రతిఏటా బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దీన్ని ద్వారా అనేక జంటలకు మంచి పెళ్లి సంబంధాలు కుదురుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ సుమారు నాలుగైదు వేల జంటలు వివాహాల్ని చేసుకుని..సంతోషంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో జులై 27న తెలుగు రాష్ట్రాలకు చెందిన బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి కె.చంద్రశేఖర్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జ్వాలాముఖి నాట్య గురువు శిష్యులు చేసిన నాట్యం సమ్మోహనంగా సాగింది




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సమాజం లో భేదభావం పోవాలని ఇనాక్ కోరుతున్నారని అన్నారు. బ్రాహ్మణీయ భావజాలాన్ని సాహితీ వేత్త దార్ల వెంకటేశ్వర రావు అన్నారు. బ్రాహ్మణీయ భావ జాలాన్ని ఇనాక్ వ్యతిరేకించారని కానీ ఇనాక్ బ్రాహ్మణ వ్యతిరేకి కాదని అన్నారు.ప్రభాకర్ కవి బీ తెలుగు యూనివర్సిటీ వీసీ నిత్యా నందరావు షహనాజ్ బేగం పాల్గొన్నారు.ఆరాధ్యా వర్షిణి దివ్య ఉదయ మన్విత సంహిత మాల్యాద వైష్ణవి ప్రతీక అక్షర సహన శ్రేష్ఠ రిత్విక రసగ్న ఆద్య...చేసిన నాట్యం అలరించింది.ఇనాక్ పుట్టినరోజు వేడుక త్యాగరాయగానసభలో జరిగింది.దార్ల వెంకటేశ్వర రావు తెలుగు యూనివర్సిటీ వీసీ నిత్యానందారావు గానసభ అధ్యక్షుడు కళా వీ ఎస్ జనార్ధన మూర్తి జస్టిస్ సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.జ్ఞాన దీపిక సరస్వతీ పుత్రుడు మార్గ దర్శి ఐనాక్ అని జస్టిస్ సత్యనారాయణ ప్రసాద్ అన్నారు.

## విద్యార్థి దశ నుండి ఎన్నికలపై అవగాహన శ్రీ చైతన్య -K5 బ్రాంచ్..





హైదరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 వ బ్రాంచ్ లో విద్యార్థుల్లో నాయకుల ఎంపిక కోసం నిర్వహించిన క్యాబినెట్ ఎన్నికల కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల పైన అవగాహన ఉండాలని, విద్యార్థి దశనుండే ప్రజాస్వామ్యం విలువలు, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని,అలాగే మానవ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి, పోలింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించినారు.విద్యార్థులకు నిర్వహించిన స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొంపల్లి జోన్ ఎజిఎం జివి రమణ రావు, ఆర్ఐ చక్రి,జోనల్ కోఆర్డినేటర్ రవి, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ అన్నపూర్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ సాయికృష్ణ, రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ చందు, డీన్ గోవింద్, వైస్ ప్రిన్సిపల్ మహేష్, ప్రైమరీ ఇంచార్జ్ వాసవి, ఐపీఎల్ ఇన్చార్జి సీతారాం రెడ్డి, ఎం పి ఎల్ ఇంచార్జి సందీప్, ఐకాన్ ఇంచార్జి రాములు, సి బ్యాచ్ ఇన్చార్జి బాలరాజు, జోనల్ పి ఈ టి హేమంత్, బ్రాంచ్ పిఈటి ఖలీల్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల క్యాబినెట్ ఎలక్షన్స్ ని విజయవంతంగా నిర్వహించారు.

## తెలంగాణ వీరభద్రీయ (వీరముష్టి) సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 7: తెలంగాణ వీరభద్రీయ (వీరముష్టి) సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. కేంద్ర కమిటీ సర్వసభ్య సమావేశం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి కేంద్ర సంఘం అధ్యక్షులు చెవ్వ కొండయ్య అధ్యక్షత వహించగా జాతీయ సంఘం అధ్యక్షులు కాటపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర సంఘం పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించారు. కేంద్ర కమిటీ అధ్యక్షునిగా చెవ్వ కొండయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మిట్టపల్లి పోచయ్య, కే బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా చెవ్వ శ్రీనివాస్, కోశాధికారి కాటపల్లి రవికుమార్ తో పాటు 15మంది సభ్యులను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం మాజీ అధ్యక్షులు కాటపల్లి వీరాస్వామి , కార్యనిర్వాహక అధ్యక్షులు మిట్టపల్లి పోచయ్య , కె.బిక్షపతి , ప్రధాన కార్యదర్శి చెవ్వ శ్రీనివాస్ , కోశాధికారి కాటపల్లి రవికుమార్ , జాతీయ సంఘం కోశాధికారి కాటపల్లి గండిస్వామి , వీరబద్రియ వీరముష్టి ట్రస్ట్ చైర్మన్ చెవ్వ విజయ్ చందర్ , ప్రధాన కార్యదర్శి కాటపల్లి ఎల్లేష్ , కోశాధికారి కడెం జానీ , అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రాలు రావాలి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 7: ప్రస్తుత సమాజంలో సందేశాత్మక సామాజిక చిత్రాలు, సీరియళ్లు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర పూర్వ ఎన్నికల కమిషనర్ సి. పార్థసారధి అన్నారు. సోమవారం రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ టెలివిజన్ డెవలప్మెంట్ ఫోరం , ఓం సాయి తేజ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో సినీ, టీవీ నటీనటుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీరియళ్లు సమాజంపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సీరియళ్లు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పలువురు సీనియర్ నటీనటులు నటనపై మెలకువలను వివరించారు. అంతకుముందు సహస్ర (1000) లఘు చిత్రాల దర్శకుడు నాగబాల డి సురేష్ కుమార్ కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక, దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ , సినీనటి రోజారమణి, నటుడు లోహిత్ కుమార్, డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మానస్ దండ నాయక్, బీసీపీ అధ్యక్షుడు వెనిగిళ్ళ రాంబాబు, చిత్తరంజన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల నటుడు పల్లేటి లక్ష్మి కులశేఖర్ ప్రథమ వ ర్ధంతి



ముషీరాబాద్,మేజర్న్యూస్ః త్యాగరాయగానసభలో ప్రముఖ రంగస్థల రచయిత,కవి దర్శకుడు పల్లేటి లక్ష్మి కులశేఖర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మన్యంకొండ హనుమద్దాసు చారిత్రక పద్య నాటకాన్ని ప్రదర్శించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సంగీతనాటక అకాడమీ , పాలమూరు కళావిపంచి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.పాలమూరు కళావిపంచి అధ్యక్షులు దర్శకులు,నటులు గుంపుల సుదర్శన్ ఆధ్వర్యంలో నాటకం దిగ్విజయం అయ్యింది.కేంద్రసాహిత్యఅకాడమీ పురస్కార గ్రహీత,ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న ,తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రాంచందర్‌రావు ,ఉపాధ్యక్షులు సోమా అంజిరెడ్డి-అతిథులుగా హాజరై నాటకాన్ని ప్రశంసించారు.మన్యంకొండ హనుమద్దాసు మునిమనుమలు మన్యంకొండ దేవాలయం వంశపారంపర్య ఛైర్మన్ అళ హరి మధుసూదన్ హాజరయ్యారు. మూడుగంటల పాటు ఈనాటక ప్రదర్శన జరిగింది.ప్రేక్షకులను అతిథులను సమ్మోహనపరిచింది ఈ నాటకం.ఈ నాటకప్రదర్శన చిక్కడపల్లి త్యాగరాయాగానసభలో జరిగింది.నాటకంలో నటించిన నటీనటులు-నందీ అవార్డు విజేత గుంపుల సుదర్శన్, జి.మైత్రీచారి,బి.నారాయణస్వామి,జి.యాదగిరిచారి, టి.రాము ,గణేష్,డి .జయరామ్, జి.పురుషోత్తమాచారి, సురభి ప్రియాంక, సురభిజ్యోతి, కే.శివప్రసాద్,జి.ద్రోణాచారి,జి.శివసాయి మనోహర్‌చారి,ఎస్.నాగరాజు -వివిధపాత్రల్లో తమనటనతో అబ్బురపరిచారు.

# నేడు అయ్యప్పస్వామి ఆలయ 10వ వార్షికోత్సవం

**పెద్ద సంఖ్యలో హజరై స్వామి వారి కరుణాకటాక్షాలు పొందాలి : ఛైర్మన్, మాజీ ఉప మేయర్ రెడ్డిశెట్టి**



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయ 10వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి ఛైర్మన్, మాజీ ఉప మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఓప్రకటనలో తెలిపారు. వేదపండితులు ఉన్ని కృష్ణన్ నంబూత్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుపనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 6 గంటలకు మహగణపతి హోమం, 6.30కు నిత్యాభిషేకం, 9 గంటలకు నవక కలశ పూజ, 10 గంటలకు పడిపూజ, 11.30కు అష్టాభిషేకం కలశ అభిషేకం, 12 గంటలకు అలంకరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రాసాద వితరణ జరుపనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం 6 .30 గంటలకు ఆలయంలో దీపారాధన, 8 గంటలకు ఉత్తరపూజ హరివ రాసనం కార్యక్రమాలు ఉంటాయన్నారు. కావున భక్తులు, ప్రజలు అందరూ వార్షికోత్సవానికి పెద్ద సంఖ్యలో హజరై స్వామి వారి కరుణాకటాక్షాలు పొందాలని ఛైర్మన్ కోరారు.

## పురస్కారల కోసం దరఖాస్తు చేసుకోండి! ః డా.భువన రాధ



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఈనె ల 12న స్వరఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సేవాసమితి -సంస్థ ఆధ్వర్యంలో పాటల విభావరి మెగాఈవెంట్‌నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు, ఛైర్మెన్ డా.భువన రాధ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.30మంది గాయనీ గాయకులు పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు .కళాసేవాప్రతిభా పురస్కారాలను ప్రదానం చేస్తామన్నారు. టీవీఎస్‌రావు, ఈ.బి.కుటు ంబరావు, డా.భువనరాధ ఈ ఈవెంట్‌ను సమన్వయం చేస్తున్నారు.9849105447 నెంబర్‌కు వివరాలరోసం గాయనీ గాయకులు సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XJUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. NO. 2648 OF 2025

Between:
1.VijayaKulkarni,W/o.LateNand Kumar Kulkarni 2.Nitin Kumar Kulkarni, S/o. Late Nand Kumar Kulkarni 3.Naren Kumar Kulkarni,S/o.LatrNand Kumar Kulkarni
All Above are R/o. H.No.2-4-1026,lat No.403,Revelli Heights,Niboliadda ,Kachiguda Hyderabad. ...Plaintiff
AND
1. The Tahsildar, Himayath Nagar Mandal, Hyderabad .
2. All Concerned ....Defendants
To,
ALL CONCERNED

Please take notice that the Plaintiff has filed above Suit O.S. on the file of the Hon'bleX Junior Civil Judge, City Civil Courts, At: Hyderabad seeking Decree of Declaration of Legal Heirs/Successors, the Hon'ble Court was pleased to permit Plaintiff to publish Suit summons All Concerned. Take further notice that the above caseis posted on 28/07/2025 at 10.30 am and the Hon'ble Court directed All Concerned to appear in person or through Advocate on the said date and if failed to do so will be said ex-parte and the matter will be decided according to law and procedure.

// BY ORDER OF COURT //
G.Rajeev Kumar, Advocate
O/o:3-2-45,Rahamath Bagh,Kachiguda,Hyderabad.

# అధికారులు అలసత్వం వదలాలి

● ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి ● ప్రజా ధనం వృధా కాకుండా సమస్య తీవ్రతను గుర్తించి సమస్య ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి ● మీడియా సమావేశంలో బిజెపి నాయకులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:ప్రజా ధనంతో నిర్వహించే అభివృద్ధి పనుల్లో అధికారులు ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని, సమస్య తీవ్రతను గుర్తించి ప్రజల ఇబ్బందులను గమనించి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టాలని బిజెపి నాయకులు సూచించారు. అధికారులు కాలనీలలో సమస్యల తీవ్రతను గుర్తించకుండా నాయకులు చెప్పిన విధంగా పనులు చేపట్టడం సరైన పద్ధతి కాదని వారు హితవు పలికారు. వనస్థలిపురం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలు ఉన్నాయని అవి గుర్తించకుండా నాయకులు, ప్రజా ప్రతినిదులు చెప్పిన విధంగా రోడ్లు వేయడం పట్ల వారు అధికారుల తీరుపై మండి పడ్డారు. వనస్థలిపురం రైతు బాజర్ వద్ద ప్రతి నిత్యం రద్దీగా ఉండే రహదారి తీవ్ర సమస్యగా ఉందని ఈ విషయంపై అధికారులకు పలు మార్లు విన్నవించుకున్నా కూడా సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదని బిజెపి ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్‌లు ఆరోపించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాలాల్లో సిల్ట్ తీయడం, వచ్చే బోనాల పండుగల దృష్టిలో ఉంచుకొని కాలనీలలోని వీధుల్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వారు అధికారులను కోరారు. అధికారులు 5 సంవత్సరాలు అధికారంలో ఉండే ప్రజా ప్రతినిధుల మాటలు కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసే వేధంగా కాలనీలలో సమస్య తీవ్రతను గుర్తించి అక్కడి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

# సిద్ధార్థనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## పనులను ప్రారంభించిన కార్పొరేటర్ దేదీప్య

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని సిద్ధార్థనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ సోమవారం ప్రారంభించారు. కాలనీలోని పార్కు పక్కనున్న రోడ్డులో 20 లక్షల రూపాయల వ్యయంతో తలపెట్టిన పనులను ఆమె జిహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సిద్ధార్థనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పొట్లూరి విజయ్ కుమార్, కాలనీ వాసులు, ఏఈ అవినాష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు వేణు, శ్యామ్‌రావు, పూజారి బాల్‌రాజు, పవన్, సత్యనారాయణ, రాజు, రాజేందర్, కృష్ణ, ఇస్మాయిల్, శారద, విజయ గౌడ్, వాణి, మహబూబ్, అతిఫ్ తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే పద్మారావును కలిసిన బస్తీవాసులు.. పాత ఇళ్లను తొలగించి కొత్త ఇల్లు నిర్మించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

### జిల్లా కలెక్టర్ దాసరి హరి చెందనతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వివిధ ప్రాంతాల్లో పాత ప్రభుత్వ గృహ సముదాయాలు శిధిలావస్థకు చేరినప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా శిధిల భవనాల్లో నివాసముంటున్న వారి జీవితాలతో చెలగాటమాడితే తీవ్ర చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీబీఎన్ నగర్‌లో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రభుత్వ నివాస సముదాయాలు శిథిల స్థితికి చేరి తరుచుగా పై కప్పు పెచ్చులూడుతున్నాయి. సోమవారం సైతం ఈ తరహా సంఘటన చోటు చేసుకుంది. దాంతో స్థానిక నివాసులు, హౌసింగ్ అధికారులతో పద్మారావు గౌడ్ సోమవారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సీబీఎన్ నగర్ బస్తీ నేతలు, నివాసులు, అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ అపాయకరంగా నిలుస్తున్న పాత ఇళ్ళను వెంటనే తొలగించాలని, కొత్త ఇళ్ళను నిర్మించాలని అధికారులను కోరారు. ప్రజల ప్రాణాల అంశంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దాసరి హరి చందనతో టెలిఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. త్వరలోనే బస్తీని సందర్శించి సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# పేదల వైద్య సేవలకు సహకారం

## పద్మారావు గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సోమవారం 31 మంది లబ్దిదారులకు సుమారు రూ.10 లక్షల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను, ఇద్దరు రోగుల వైద్య ఖర్చులకై రూ.3.5 లక్షల విలువ చేసే లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాలను సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందే ందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫలమండిలోని తమ కార్యాల యాన్ని సంప్రదించాలని, తమ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచమని తెలిపారు. కార్పొరేటర్ లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసురి సునీత, సమన్వయకర్త రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కోలన్ సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి జన్మదినం వేడుకలు సోమవారం పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రవి కిరణ్, సీనియర్ నాయకులు బొర్రా చందు, ఆవుల సురేష్ యాదవ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొని సునీల్ రెడ్డిని శాలువాతో సత్కరించి, మొక్కను బహుకరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజా మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

# వేమూరి విజ్ఞాన సర్వస్వం పుస్తకావిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 7 : ప్రముఖ రచయిత్రి డా.కోనేరు (కోగంటి) లక్ష్మి ప్రమీల రచించిన వేమూరి విజ్ఞాన సర్వస్వము చారిత్రక గ్రంధావిస్కరణ సభ తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త అలూరి సుభాష్ పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డా.కోనేరు లక్ష్మి రచించిన చారిత్రాత్మక గ్రంథం అందరికీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఈటివి చీఫ్ ప్రొడ్యూసర్ హరికృష్ణ పుస్తక పరిచయం చేశారు. ఉద్యమకారిణి ,నరసం అధ్యక్షురాలు అరుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆచార్య చెన్నారెడ్డి, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు కళారత్న బిక్కికృష్ణ, కవయిత్రి, భాషా పరిశోధకురాలు రాజా వాసిరెడ్డి మల్లీశ్వరీ పాల్గొన్నారు.

# మౌలిక సమస్యల పరిష్కారానికి చర్యలు

## కార్పొరేటర్ గున్నాల సునితయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ లోని వివిధ కాలనీలలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారానికి తగు చర్య లు తీసుకుంటానని కార్పొరేటర్ గున్నాల సునిత శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం మౌలాలి డివిజన్ లోని పలు కాలనీల ప్రెసి డెంట్ లు, కార్పొరేటర్ ని కలిసి కాలనీలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరు తూ వినతిపత్రం సమర్పించారు. పిబీ కాల నీలో కరెంటు పోల్స్, లైట్లు కావాలని, అదే విధంగా పిబి సూర్య నగర్ కాలనీలో ఇంత వరకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం జరగ లేదని డ్రైనేజీ రోడ్లు అలాగే పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని స్థాని కులు, కార్పొరేటర్ కు మొరపెట్టుకున్నారు. ఎంజే కాలనీలో 100 మీటర్ల రోడ్డును పూర్తి చేయాలన్నారు. మారుతీనగర్ మెయిన్ రోడ్డుకు నిధులు శాంక్షన్ అయినా, ఇంకా ఆ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని స్థాని కులు అడిగారు. దీనికి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ స్పందిస్తూ ఈ రోడ్డు కోసం ధర్నా చేసి నిధులు శాంక్షన్ చేయించానని, త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభించేలా అధికారులపై ఒత్తిడి తీసుకొస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పీబీ కాలనీ ప్రెసి డెంట్ గోపాల్ గౌడ్, శంకర్, మల్లికార్జున, బీజే పీ డివిజన్ ప్రెసిడెంట్ శివగౌడ్, శ్రీనివాస్ యా దవ్, నటరాజ్, రేఖ,రమణ, వెంకటరమణ బీరప్ప, బబిత, లలిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ శ్రవణ్







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి

సర్కిల్, జోనల్ కార్యాలయాలలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విష్ణుపురి, బలరాం నగర్, రాంబ్రహ్మం నగర్, కేశవ్ నగర్ లలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా వాటర్స్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్ తో సమా వేశం అయ్యి పలు సివరేజ్ లైన్స్, బోరెవెల్ రిపేర్స్ చేయాలని కోరారు. అదే విధంగా నీటి సరఫరా పెంచాలని, సీల్ట్ ఎత్తివేత చేపట్టాలని కోరారు. ఇందిరానెహ్రూ నగర్ వద్ద రోడ్ల ప్యాచ్ వర్క్, రైల్వే ట్రాక్ పక్కన ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని, సింహాద్రి నగర్ లో సీసీ రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. హైడ్రా వారు రోడ్ల పైన వాటర్స్ లాగ్గింగ్ పాయింట్స్ తీసివేయక పోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి, వెంకట్, శంకర్, లక్ష్మణ్, మాజీకౌన్సిలర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి : కమిటీ సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్లోని తూర్పు సాయి నగర్ లో గల హై టెన్షన్ రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో రోడ్డు మార్గం ఇరుకుగా మారింది. లేఅవుట్ ప్రకారం సాయిబాబా ఆలయం ముందు 60 ఫీట్ల రోడ్డు ఉండగా ఇంటి యజమానులు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అస్తవ్యస్తంగా తయారైన రహదారిని అధికారులు పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులను మంజూరు చేసిన సైతం ఆక్రమణల అడ్డుతో రోడ్డు వేయలేకపోతున్నారు. ఇదే విషయమై కమిటీ సభ్యులు పలుమార్లు ఆక్రమించిన నిర్మాణదారులకు హెచ్చరించిన పెడచెవున పెట్టడంతో రహదారి మొత్తం గుంతలయమాయంగా మారి స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . సాయి నగర్ తూర్పు కమిటీ సభ్యులు ఇదే విషయమై పలుమార్లు వివిధ అధికారులకు వినతి పత్రాలను అందజేసి రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . అధికారులు పర్యటించి రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఇంటి యజమానులకు నోటీసులు అందజేసి హెచ్చరించిన పట్టించుకోవడం లేదు. ఇదే విషయమై కమిటీ సభ్యులు నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానాలు చేసుకున్నారు. ఆక్రమించిన ఇంటి యజమానులకు కమిటీ సభ్యులు మరో మారు విన్నవించారు. వారు వినని పక్షంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు, హైడ్రాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దానితో పాటుగా రోడ్డుగా అడ్డంగా ఉన్న వినాయక మండపాన్ని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని తీర్మానించుకున్నారు. సొసైటీ కార్యాలయాన్ని తొలగించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను వెనక్కి జరపాలని నిర్ణయించుకున్నారు . సొసైటీ సభ్యుల విన్నపంతో రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఇంటి యజమానులు స్వచ్ఛందంగా తొలగించి రోడ్డు మార్గాన్ని వేసేందుకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సాయి నగర్ తూర్పు కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 10న విద్యారంగ సమస్యలపై సచివాలయం ముట్టడి

**- ముట్టడి పోస్టర్ ఆవిష్కరణ - ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**

హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : తెలంగాణలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల10న సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్రా రాములు గౌడ్, మహమ్మద్ మజీద్, నర్సింగ్ యమునా గౌడ్, విజయ్ మల్లంగి, శివాజీ, దర్శనం రమేష్, సోహైల్, మౌనిక, ధర్మేంద్ర తివారి తదితరులతో కలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ “చలో సచివాలయం ముట్టడి” గోడ పత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కొరత, విద్యార్థులపై ఒత్తిడి, ఉపాధ్యాయుల కొరత, నాసిరకం మధ్యాహ్న భోజనం, సకాలంలో ఫీజు రేయింబర్సుమెంట్ అందకపోవడం వంటి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠ శాలల్లో యాజమాన్యాలు లక్షల ఫీజులు వసూలు చేస్తూ, నిబంధన లకు విరుద్ధంగా




బుక్స్, యూనిఫాంలు అమ్ముతు పిల్లల తల్లితండ్రులను అప్పుల పాలు చేస్తున్నారని తెలిపారు. విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, విద్యారంగాన్ని బలోపితం చేయాలనీ, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా ర్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీకుకోవాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. ఆప్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జులై 10న సచివాలయం ముట్టడిని విజయవంతం చేయాలనీ అయన కోరారు.

# ప్రజా అవసరాల కనుగుణంగా రహదారుల నిర్మాణం - కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలో మారుతి నగర్ కాలనీ, రాజి రెడ్డి నగర్ కాలనీ నందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సోమవారం పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతి నగర్ కాలనీ అగర్వాల్ ఐ హాస్పిటల్ నుండి జిహెచ్ఎంసి మోడల్ మార్కెట్ వరకు నిర్మించే సిసి రోడ్ ద్వారా రాజి రెడ్డి నగర్ కాలనీ, న్యూ మారుతి నగర్ కాలనీ, ఎస్బిఐ బ్యాంక్ కాలనీ, దుర్గా భవాని నగర్ కాలనీ యాదగిరి నగర్ కాలనీ వాసులకు మేలు జరుగుతుందని నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం చంపాపేట్ రానూపోనూ వాహనదారులకు, పాదచారులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ లింక్ సిసి రోడ్ దాదాపు 1 కిలోమీటర్ పొడవు నాణ్యతతో వీలైనంత తొందరగా సిసి రోడ్ కంప్లీట్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.రోడ్డు విస్తరణ కొరకు కాలనీ నందు ర్యాంపులు మరియు మెట్లు తొలగించి, రోడ్ అడ్డంగా ఉన్న కరెంట్ పోల్స్ తొలగించాలని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా వాల్ టు వాల్ రోడ్డు వెయ్యాలని కాంట్రాక్టర్ ని అధికారులను కోరారు రోడ్ల నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వీలైనంత త్వరగా అన్ని రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఈ.ఈ రఫీ,ఏ.ఈ. సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, బిజెపి సీనియర్ నాయకులు రాజేష్, గాజుల శేఖర్, రామాపురం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సుమిత్ సింగ్, అంజి, శ్రీనివాస్, రాజి రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు క్రాంతి కుమార్, సెక్రెటరీ బాల్ రెడ్డి, హరీష్ రెడ్డి, జై హింద్ రావు, ప్రభాకర్ రెడ్డి, సోమేశ్వరరావు, బాలయ్య, ఈశ్వరయ్య, శశి రెడ్డి, ప్రేమ్ కుమార్, రణధీర్ రెడ్డి, శ్రవణ్ చారి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ వెంకట సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సీఐగా వెంకట సుబ్బారావు నూతన బాధితులు స్వీకరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి సిఐ కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు కొరకు శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారంతో కలిసి మెలిసి ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, కొండలరావు, కిషోర్, శ్రీధర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# వరకవులకు నివాళి..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రంగస్థల నటుడు కవి వరకవుల నరహరి రాజు కు ఆత్మీయం గా రవళి ఆర్ట్స్ అకాడమీ సంస్థ నృత్య గురువు రమేష్ శిష్య బృందం నృత్య నీరాజనం అర్పించారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై జేంత సేవా సమితి ( మెహబూబ్ నగర్) నిర్వహణ లో ఇటీవల మృతి చెందిన వరకవుల నరహరి రాజు సంస్మరణ సభ జరిగింది ఈ సందర్భంగా రవళి రమేష్ శిష్యులు బ్రహ్మాంజలీ వినాయక స్తుతి తో ప్రదర్శన ఆరంభించి రామ దాసు కీర్తన పలుకె బంగార మాయనా, అన్నమయ్య కీర్తన ముద్దుగారే యశోద , తో పాటు కృష్ణ శబ్దం,దశావతార శబ్దం తదితర అంశాలు కన్నుల పండుగగా ప్రదర్శించారు ఈ సందర్భం గా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సాహితీ వేత్త ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ నరహారి రాజు పౌరాణిక నాటక దర్శకునిగా పలువురు కు శిక్షణ ఇచ్చి నటులుగా తీర్చి దిద్దారు అని చెప్పారు రవళి రమేష్ శిష్యులు నాట్యం నేత్ర పర్వం గా వుందని అభినందించారు రంగస్టల ప్రముఖుడు తడకమల్ల రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మేడితి సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవనది ఫౌండేషన్ లైన్స్ క్లబ్ కొత్తపేట 320 హైదరాబాద్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సంయుక్తంగా చిరంజీవి బ్లడ్ బ్యాంకులో బ్లడ్ డొనేట్ చేసిన 50 మంది యువత.ఒకరు బ్లడ్ డొనేట్ తో 4,గురి ప్రాణాలు కాపాడవచ్చు ఇంకాయువత ముందు కు రావాలని ఇంటి లక్ష్మీ దుర్గ పిలుపునిచ్చారు లయన్ విజయ రంగా గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి లైన్స్ క్లబ్ ముందు ఉంటుందని చెప్పారు. లయన్స్ క్లబ్ నుంచి బ్లడ్ డొనేట్ చేసిన యువతకు జ్యూస్ చాక్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మీ దుర్గ లయన్ విజయ రంగా గారు సేవ ఎర్త్ ఫౌండేషన్ సురేందర్, జీవనది ఫౌండేషన్ టీం రఘుప్రియ, శారద తేజు, తారా భవాని, రామకృష్ణ, వరలక్ష్మి పాల్గొన్నారు.

## కేటీఆర్, హరీష్ రావు ఆశీర్వాదం తీసుకున్న అశ్వంత్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ జన్మదిన సంద ర్భంగా బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులను కలసి



ఆశీర్వాదం తీసుకున్నారు.

సూర్య
www.suryaa.com

మంగళవారం
8 జూలై 2025

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటిలో... చదువుతో పాటే నెల నెలా జీతం



- కనీస ఉపకార వేతనం నెలకు రూ. 7 వేలు, గరిష్టంగా 24 వేలు,
- నైపుణ్య ఉపకారవేతనం అందించేలా నైపుణ్య విద్యపై దృష్టి,
- డా. బీ ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ఘంటా చక్రపాణి వెల్లడి

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: విద్యార్థుల్లో చదువుతో పాటు నైపుణ్యాన్ని పెంచడం, ఉపకారవేతన ఆధారిత విద్యను అందించనున్నట్లు డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అందిస్తోందని వైస్ ఛాన్సలర్ ఆచార్య ఘంటా చక్రపాణి వెల్లడించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో రిటైల్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తో అంబేద్కర్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి, రిటైల్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ హెడ్ జేమ్స్ రాఫెల్ లు ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి సమక్షంలో అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఘంటా చక్రపాణి మాట్లాడుతూ,రిటైల్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్న మొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయమన్నారు. విద్యార్థుల్లో చదువుతో పాటు నైపుణ్యం పెంచేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతో ఉపయోగపడుతుం దని చెప్పారు. స్టైఫండ్ ఆధారిత విద్యను (స్టైఫండ్ బేస్డ్ అప్రెంటిషిప్ ప్రోగ్రాం) సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. తెలంగాణ లోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమ ఆవశ్యకతను తెలియజేస్తామని, త్వరలోనే యూనివర్సిటీ వెబ్ పోర్టల్‌లో వివరాలను పొందుపరుస్తామని వెల్లడించారు. రిటైల్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తో ఉమ్మడి ప్రవేశ నోటిఫికేషన్ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి చదువుతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించడం, వాళ్ళను వ్యాపారవేత్తలుగా చేయడమే తమ లక్ష్యమ న్నారు. ఈ ప్రోగ్రాం లో చేరడం ద్వారా నెలకు కనీసంగా రూ. ఏడు వేల నుంచి గరిష్టంగా 24 వేలు లేదా అంత కంటే ఎక్కువ సంపాదించుకునే అవకాశం ఉందన్నారు. తమ విశ్వవిద్యాలయం నుంచి ఇప్పటికే డిగ్రీ పూర్తి చేసిన వాళ్ళు కూడా అర్హులేనని వెల్లడించారు. ఈ ప్రోగ్రాంలో చేరడానికి 18-28 సంవత్సరాల వయసు గల విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. తమ విద్యార్థుల భవిష్యత్ ని దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో ప్రఖ్యాత సంస్థలతో మరిన్ని అవగాహన ఒప్పందాలను చేసుకోనున్నట్లు వెల్లండించారు. రిటైల్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యనిర్వాహక అధిపతి జేమ్స్ రాఫెల్ మాట్లాడుతూ,ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి వారికి చదువుతున్నప్పుడే ఆర్థికంగా సహాయ పడేలా స్టయి ఫండ్ అందించనున్నట్లు వెల్లడించారు. వ్యక్తి, సంస్థ, పరిశ్రమ, భారతదేశం (ఫోర్-ఐ )భావనతో ఈ కోర్సులను రూపొందించామని చెప్పారు. ఈ విధానం ద్వారా డా. బి. ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థులకు చాలా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.వృత్తిపరమైన శిక్షణ విద్యార్థుల్లో మానసిక, ఆర్థిక స్థైర్యాన్ని ఇస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రిటైల్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధి సమీర్ నర్సాపూర్ రిటైల్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీ, అకాడమిక్ (సౌత్ రీజియన్) జనరల్ మేనేజర్ చందా వడ్డే విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ. పుష్పా చక్రపాణి ,రిజిస్ట్రార్ డా. ఎల్ విజయ కృష్ణా రెడ్డి రిటైల్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ వివరాలను, అవగాహనా ఒప్పంద వివరాలను ఈ.ఎం.ఆర్.ఆర్.సి. డైరెక్టర్ ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్ వెల్లడించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ ప్రొ. పల్లవీ కాబ్డే వందన సమర్పణ చేసారు.

# గణితంలో డాక్టర్ అల్లంకి దివ్యకు పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని అల్లంకి దివ్య డాక్టరేట్ కు అర్హత సాధించారు. తాత్కాలిక ఎంహెచ్డీ సహజ ఉష్ణప్రసరణ ప్రవాహ సమస్యల పరిమిత మూలక విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి శేరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. మాగ్నెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్డీ) సహజ ఉష్ణప్రసరణ ప్రవాహాల యొక్క తాత్కాలిక ప్రవర్తనను విశ్లేషించడానికి బలమైన పరిమిత మూలక పద్ధతి (ఎంఈఎం) ఫ్రేమ్ వర్కును డాక్టర్ దివ్య మార్గదర్శక అధ్యయనం పరిచయం చేస్తుందని తెలిపారు. ఈ అధునాతన మోడలింగ్ విద్యుత్తుగా నిర్వహించే ద్రవాలలో ఉష్ణోగ్రత, వేగం, అయస్కాంత క్షేత్రాల మధ్య సంక్లిష్ట పరస్పర చర్యలను ఖచ్చితంగా సంగ్రహిస్తుందన్నారు. అణు రియాక్టర్ శీతలీకరణ, భౌగోళిక భౌతిక, లోహ ప్రక్రియలు, అంతరిక్ష సాంకేతికతలో అనువర్తనాలకు కీలకమైన అంతర్దృష్టులను అందిస్తుందని పేర్కొన్నారు.

అస్థిర ఎంహెచ్డీ పద్ధతులలో నాన్ లీనియర్ పాక్షిక అవకలన సమీకరణాలను పరిష్కరించడంలో అంతర్లీనంగా ఉన్న సవాళ్లను పరిష్కరించడం ద్వారా, డాక్టర్ దివ్య పరిశోధన అంచనా సామర్థ్యాలను పెంచుతుందని తెలిపారు. థర్మల్-ఫ్లూయిడ్ వ్యవస్థల మెరుగైన రూపకల్పన, ఆప్టిమైజేషన్ కు మార్గం సుగమం చేస్తుందన్నారు. డాక్టర్ దివ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ దివ్య భవిష్యత్ పరిశోధన, విద్యా కార్యకలాపాలలో నిరంతర విజయం సాధించాలని వారు అభిలషించినట్టు తెలిపారు.

# "తీవ్ర గుండె వ్యాధి బారినపడ్డ శిశువుకు అంకురా ఆసుపత్రిలో ప్రాణదానం"



కొండాపూర్ మేజర్ న్యూస్ : అంకురా ఆసుపత్రికి 11 నెలల గజర్ల మోక్షిత్‌ను అత్యవసర పరిస్థితుల్లో తీసుకువెళ్ళిన తల్లిదండ్రుల ఆశలు నిజమయ్యాయి. అరుదైన వైరస్ వల్ల కలిగిన గుండె వాపుతో తీవ్ర గుండె వైఫల్యానికి లోనైన ఈ శిశువును అంకురా ఆసుపత్రిలోని వైద్యులు బయటపెట్టారు. జూన్ 2న జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో మోక్షిత్ చేరినప్పుడు, తీవ్ర గుండె సమస్య (ఫుల్మినెంట్ వైరస్ మయోకార్డిటిస్) ఉన్నట్లు గుర్తించబడింది. "ఆ శిశు వు పలు సార్లు గుండె ఆగిపోయే పరిస్థితిని ఎదుర్కొన్నాడు. హృదయ పునరుజ్జీవన చిట్కాలు, విద్యుదాఘాతం ఇచ్చినా గుండె పనితీరు మెరుగు పడలేదు. చివరికి, వెనో-ఆర్టీరియల్ యాంత్రిక జీవనాధారాన్ని ప్రారంభించాల్సి వచ్చింది," అని పెద్దల పిల్లల అత్యవసర చికిత్స నిపుణులు డాక్టర్ తంజిలా తెలిపారు. డాక్టర్ సుజిత్ టి, డాక్టర్ నవీద్, గుండె ఉపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ థామస్ మ్యాట్, పిల్లల గుండె నిపుణులు డాక్టర్ నితిన్ రావు, డాక్టర్ రాజేష్‌ల సమన్వయంతో ఈ యాంత్రిక జీవనాధార విధానం విజయవంతంగా అమలు చేశారని తెలిపారు. ఐదు రోజుల పాటు యాంత్రిక జీవనాధారం కొనసాగించగా, కొవిడ్ 19 పాజిటివ్ రావడం, కాళ్లలో రక్తం గడ్డకట్టడం వంటి సవాళ్లను కూడా బృందం అధిగమించింది. "రక్తం మార్పిడి, ప్రతిరక్షక మందులు, కొవ్వు తగ్గించే మందులు, ప్రతిజీవకాలు, రక్తం గడ్డకట్టకుండా చేసే మందులు అన్ని దశల్లో కష్టపడ్డాం. చివరకు గుండె పనితీరు 67 శాతం వరకు బలపడింది," అని డాక్టర్ తంజిలా తెలిపారు. జూన్ 19న శిశువును ఆసుపత్రి నుంచి పంపించామన్నారు. ఈ కేసు అత్యవసర పరిస్థితుల్లో యాంత్రిక జీవనాధారం వంటి ఆధునిక సాంకేతికత, పిల్లల అత్యవసర వైద్యంలో నిపుణుల సమన్వయం ఎంత ముఖ్యమో చూపించిందని వైద్యులు తెలిపారు. "మోక్షిత్ ప్రాణాలను కాపాడటం మాకు అపార ఆనందాన్ని ఇచ్చింది. ఇది పిల్లల అత్యవసర చికిత్సలో యాంత్రిక జీవనాధారం వినియోగానికి గొప్ప ఉదాహరణ," అని వైద్య బృందం పేర్కొంది.

# మెడికల్ క్యాంపు ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : లైన్స్ క్లబ్ హైదరాబాద్ , సాధురం ఐ హాస్పిటల్, కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ వారు సంయుక్తంగా మెగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు సోమవారం ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్ అగర్వాల్ సుదీర్ గుప్తా ,సురేందర్ గౌడ్, అరవింద్ కుమార్ బంగాడి యా, ఎం సత్యనారాయణ, సంజయ్ కుమార్ జెన్, రెయిన్బో చిల్డ్రన్స్ హాట్ ఇన్స్టిట్యూట్ బంజారాహిల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'మందకృష్ణ మాదిగ' జన్మదిన వేడుకలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు సోమవారం మల్కాజిగిరి చౌరస్తాలో మల్కాజిగిరి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరైనారు. ఈ సందర్భం గా ఆయన కేక్ కట్ చేసి మం దకృష్ణ మాదిగ కు పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలు , పేదల అభ్యున్నతి కోసం మందకృష్ణ మాదిగ అలుపులేని పోరాటం చేశారని కొనియాడా రు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని, ఆయన న్యాయమైన డిమాండ్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సహకరించి ఎస్సీ వర్గీకరణ చేసిందని ఆయన చెప్పారు. పేద వర్గాల గొంతుకగా ముందుకు వెళుతున్న మందకృష్ణ మాదిగ మరిన్ని పుట్టినరోజులు జరుపుకో వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రె స్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

# సేవ...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తిరుమల లో గత ఐదు రోజులుగా శ్రీ వారి సన్నిధి లో సేవ చేస్తున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, రూప , లీల. ఇలా సేవ చేసే భాగ్యం కలిగినందుకు సంతోషం కలిగిందని గీతా మూర్తి పేర్కొన్నారు.

# గీతన్నలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నష్ట పరిహారం చెల్లించాలి

- తెలంగాణ గౌడ సంఘాల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :సుమారు 100 సంవత్సరాల తాటి చెట్లను తొలగించి గీత కార్మికుల పొట్ట కొట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. గీతన్నలకు రియల్ వ్యాపారులు నష్టపరిహారం చెల్లించేలా చర్యలను చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవార మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం, కొర్రేముల గ్రామ పరిదిలో తాటి చెట్లను తొలగించిన సంఘటన ను తెలుకొని గౌడ నేతలతో కలిసి సందర్శించారు. తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది గీతన్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు నక్క కృష్ణగౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్న గౌడ్ , కొర్రేముల గౌడ సంఘం బిక్షపతి గౌడ్, గౌడ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 9న జరిగే బ్యాంకు, ఇన్సూరెన్స్ ఉద్యోగుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

- సమ్మెలో పాల్గొననున్న లక్ష మంది ఉద్యోగులు - సమ్మెలో భాగస్వామ్యమౌతున్నట్లు బ్యాంకులు, ఇన్సూరెన్స్ రంగాల యూనియన్ల జాయింట్ ఫోరం ప్రకటన




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో రెండు తెలుగు రాష్ట్రాలల లో ని బ్యాంకులు, ఇన్స్యూరెన్స్ రంగాలకు చెందిన దాదాపు లక్ష మంది ఉద్యోగులు పాల్గొననున్నట్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జాయింట్ ఫోరం ఆఫ్ ఫైనాన్సియల్ సెక్టార్ యూనియన్స్ (జె ఎఫ్ ఎఫ్ ఎస్ యు) ప్రకటించింది. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్.డి.ఏ ప్రభుత్వం అవలంభిస్తున్న ఉద్యోగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు ప్రభుత్వరంగ ఆర్థిక సంస్థలైన బ్యాంకులు, ఇన్స్యూరెన్స్ రంగాలను కూడా ప్రభావితం చేస్తూ వాటి మనుగడకే ప్రమాదంగా తయారయ్యాయని, ఈ విధానాలను ప్రతిఘటిస్తామని జెఎఫ్ హెచ్చరించింది. కోఠిలోని ఎపిటిబిఇఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్యాంకులు, ఇన్స్యూరెన్స్ సంస్థల ఉద్యోగులు, అధికారుల యూనియన్లతో కూడిన జె ఎఫ్ ఎఫ్ ఎస్ యు నాయకులు బి.ఎస్.రాంబాబు, సమద్ ఖాన్ (ఎ పి టి బి ఇ ఎఫ్ ఎ ఐ బి ఇ ఎ), ఫణికుమార్ (ఎఐబిఓఎ), టి వి ఎన్ ఎస్.రవీంద్రనాథ్ (ఎస్ సి జెడ్ ఐ ఇ ఎఫ్), టి.సతీష్ (ఎన్ జి.తరుపతయ్య (ఎ ల్ ఐ సి ఇ యు), కె.గంగాధర్ నాయుడు, ఎం.హరీష్ (బి ఇ ఎఫ్ ఐ), ఎస్.గుణశేఖర్, ఎల్.మద్దిలేటి (ఐ సి ఇ యు), యూనియన్ల నాయకులు డి.గిరిధర్, ఆర్.శ్రీనివాస్, మహ్మద్ జావెద్ తదితరులు మాట్లాడారు.ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ .. బ్యాంకింగ్, ఇన్సురెన్స్ సంస్థల ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ఇప్పటికైనా ఈ విధానాలను విధానాలను విరమించుకోనట్లయితే పార్లమెంట్ బిల్లు పెట్టిన రోజే దేశవ్యాప్తంగా బ్యాంకింగ్, ఇన్సురెన్స్ సంస్థలలో నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే పనిభారంతో ఉన్న సిబ్బందికి, కొత్తగా పని గంటలను పెంచాలనే ప్రతిపాదనను తీసుకురావడం గర్హనీయమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ రక్షణ, ఉద్యోగులు, కార్మికులు, ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, ఇన్సురెన్స్ సంస్థలను కాపాడాకోవాల్సిన అవసరం ఉందని, అందు కోసం ఈ నెల 9న జరిగే సమ్మెకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఇన్స్యూరెన్స్ వ్యాపారంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను నిరోధించాలని, ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీలను విలీనం చేయాలని, జాయింట్ ఫోరం డిమాండ్ చేసింది. తాత్కాలిక, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ విధానాన్ని రద్దు చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బ్యాంకులు, ఇన్స్యూరెన్స్ సంస్థలలో తగినంత శాశ్వత ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు.

ఎస్ ప్రధాన కార్యదర్శి టివిఎన్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ .. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగా ప్రభుత్వ రంగ ఇన్సూరెన్స్ వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా దాడి చేస్తుందని, వంద శాతం ప్రైవేటు పెట్టుబడులకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ ఇన్సూరెన్స్ సంస్థలను విదేశీ సంస్థలకు దారాదత్తం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఐబిఓఎ అధ్యక్షులు ఫణికుమార్ మాట్లాడుతూ నేషనల్ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి అందరికీ నిర్దిష్ట పెన్షన్ (ఓపిఎస్) పథకాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఎన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ టి.సతీష్ మాట్లాడుతూ.. గ్రామీణ బ్యాంకులను కూడా ప్రైవేటీకరించటానికి చట్టం చేసి ఐపిఓ ద్వారా మూలధనం సమకూర్చుకోవాలని ఒత్తిడి చేస్తున్నదని, ఇప్పటికే అరకొరగా వ్యవసాయానికి, గ్రామీణాభివృద్ధికి, ఎంఎస్ సెక్టార్ అందుతున్న రుణ వసతి కూడా దెబ్బతీస్తుందన్నారు. ఈ ప్రతిపాదనను విరమించుకుని జాతీయ గ్రామీణ బ్యాంక్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# జెండా ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ బ్రిడ్జి వద్ద నూతన జెండా గాంధీనగర్ డివిజన్ ఇంచార్జ్ ఇల్లెందులు ఎల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జెల రాజశేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జెండాని ఆవిష్కరించాను. ఈ కార్యక్రమంలో గండి కృష్ణ మాదిగ, పాపిడి రాజు మాదిగ, ఎల్లయ్య మాదిగ, నక్క రామారావు మాదిగ,అమ్మగూడెం దశరథ్ మాదిగ,రోషన్ వినాయక రావు మాదిగ,గడ్డం రమేష్ మాదిగ, మహంకాళి వెంకటయ్య మాదిగ, దేశ్ పాండే నాగరాజు మాదిగ,లక్ష్యం గల్లా నర్సింగరావు మాదిగ, పులిపాక విజయ్ కృష్ణ మాదిగ, సాయిలు మాదిగ, పాల్గొన్నారు.

## తెలంగాణలో 4వ స్టోర్‌తో దక్షిణ భారత ఉనికిని పెంచుకున్న జైపూర్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్‌కు చెందిన, భారతదేశానికి అత్యంత ప్రియమైన హస్తకళల బ్రాండ్ అయిన జైపూర్, దక్షిణ భారతదేశంలో తన ఉనికిని బలోపేతం చేసుకుంటోంది. హైదరాబాద్‌లో తన నాల్గవ స్టోర్‌ను సారా సిటీ మాల్‌లో ప్రారంభించింది. తద్వారా జైపూర్ గొప్ప హస్తకళల వారసత్వాన్ని గుర్తుకు తెచ్చే వేదికగా మారింది. లోతైన సంప్రదా యాలు, వ్యక్తీకరణ కళాత్మకతకు పేరుగాంచిన తెలంగాణ, దేశవ్యాప్తంగా భారతీయ హస్తకళకు ప్రాణం పోసే జైపూర్ యొక్క నిరం తర ప్రయాణానికి సహజ నేపథ్యాన్ని అందిస్తుంది. ఈ ఆవిష్కరణ ఈబ్రాండ్ నిరంతర విస్తరణలో భాగం. కళాఖండాలను గౌరవిం చే, సంస్కృతి, డిజైన్ కథ చెప్పే ప్రపంచంలోకి కస్టమర్లను ఆహ్వానించే ఆలోచనాత్మకంగా క్యూరేటెడ్ ప్రదేశాల ద్వారా ఇది తన ఉనికిని బలోపేతం చేస్తుంది. హైదరాబాద్ మాకు ముఖ్యమైన, ప్రతిస్పందించే మార్కెట్. నగరంలో మా నాల్గవ స్టోర్ ప్రారంభించడం ఈ ప్రాంతంలో క్రాఫ్ట్-లీడ్ డిజైన్ పట్ల పెరుగుతున్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది" అని జైపూర్ వైస్ ప్రెసిడెంట్, బ్రాండ్ హెడ్ మను గుప్తా అన్నా రు. "దక్షిణ భారతదేశం అంతటా మా ఉనికిని బలోపేతం చేస్తున్న సందర్భంలో, లీనమయ్యే కథ చెప్పడం, ఆలోచనాత్మకమైన క్యూరేషన్, ఆధునిక క్రాఫ్ట్ ఔత్సాహికులతో ప్రతిధ్వనించే డిజైన్ ద్వారా భారతదేశ కళాకార వారసత్వానికి జీవం పోసే స్థలాలను సృష్టించడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో, ప్రత్యేక ఆభరణాల స్థలం ఒక గొప్పదనాన్ని కనుగొన్న క్షణాన్ని అందిస్తుంది. ఇక్కడ, గిరిజన వెండి, బంగారు పూతతో కూడిన వారసత్వ వస్తువులు, రాతితో చేసిన వస్తువులు, చేతితో తయారు చేసిన వస్తువులు ఆకర్షణతో మెరు స్తాయి. ప్రతి ఒక్కటి కూడా జైపూర్ లో ఉన్న కాలానికి అతీతమైన చక్కదనాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది ఆభరణం కథగా మారే అందం వారసత్వ బరువును మోస్తున్న స్థలం.

# ఉన్నవారికీ, లేనివారికీ కావలసిన ఏకైక సంపద ఆరోగ్యం మాత్రమే

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిపురం రామగౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సృష్టిలోని అన్ని సంపదలకన్నా ఆరోగ్యంగా జీవించడమే అసలైన సంపద అని, ఆర్థికంగా ఎంత ఉన్నత స్థితిలో ఉన్నా ఆరోగ్యం ఉన్నతంగా లేనప్పుడు ఆ సంపద ఉన్నా లేనట్లేనని ఉన్నవారికీ, లేనివారికీ కావలసిన ఏకైక సంపద ఆరోగ్యం మాత్రమేనని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిపురం రామగౌడ్ అన్నారు. బాచుపల్లి సాయి అనురాగ్ కాలనీలో ఆదివారం సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి వ్యవస్థపాక అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిపురం రామగౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఫస్ట్ హెల్త్ లాబ్స్ యజమాని చంద్రశేఖర్ పుష్పగుచం ఇచ్చి సన్మానంచారు. ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతు ఆరోగ్యమే మహా భాగ్యం అనే నినాదాన్ని యువత నిత్యం పాటిస్తూ ఆచరణలో పెట్టడమే కాకుండా అన్ని వర్గాలకు ఆరోగ్యకరమైన సమాజంపై అవగాహన కల్పించాలన్నారు. హెల్త్ క్యాంప్స్ నిర్వహిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిస్తున్న ఫస్ట్ హెల్త్ లాబ్స్ యాజమాన్యానికి, సేవ సమితి ముఖ్య కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



సే నో టు డ్రగ్స్ పై సమాజాన్ని చైతన్య పర్చాలి

మాదకద్రవ్యాలు నిరోధం (సే నో టు డ్రగ్స్) పై సమాజాన్ని ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని, విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగా ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నేత రామా గౌడ్ సూచించారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను ఈ సందర్భంగా రామా గౌడ్ వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి అనురాగ్ సేవ సమితి అధ్యక్షులు ఎండి. షబ్బీర్ అహ్మద్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు రాజకుమార్, శ్రీధర్ గౌడ్, వీ. శ్రీనివాస్, వేణు, దుర్గ శ్రీనివాస్, హరి, అజయ్ కుమార్, సుభాని, జితేందర్ రెడ్డి, పూజారి రాజు, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగనగర్ విద్యార్థికి గూడూరి ఫౌండేషన్ ఆర్థిక సాయం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పాండురంగ నగర్‌లో ఉన్న హెూలీ క్రోస్ హై స్కూల్ రీ ఓపెన్ అయిన సందర్భంగా, పేద కుటుంబానికి చెందిన ఒక విద్యార్థి ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న గూడూరి ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఆ విద్యార్థికి ఆర్థిక సహాయం అందించి, స్కూల్ యాజమాన్యం సహకారంతో నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు నోట్‌బుక్స్, ఆయ్యలకి చీరలు అందజేయడం జరిగింది. స్కూల్ యాజమాన్యం తరఫున శివప్రసాద్ సర్, జ్యోతి గారు, నర్సమ్మాంబ గారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గూడూరి ఫౌండేషన్ ఛైర్మన్ గూడూరి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఇలా ఎవరికైనా ఇబ్బంది ఉంటే మా ఫౌండేషన్ నుంచి తప్పకుండా సహాయం అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ సత్కార కార్యక్రమంలో సభ్యులు గూడూరి శ్రీధర్ రెడ్డి, చింతపల్లి శోభా రెడ్డి, సద్గుణ రెడ్డి, నర్సింహ రెడ్డి, శ్రీపూజ, మంజుష, విఠల్ తదితరులు పాల్గొని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. ఇలాంటివే మరిన్ని సేవా కార్యక్రమాలు నిరంతరంగా చేయాలని ఫౌండేషన్ అభిప్రాయపడింది.

# యువ ఫిల్మ్ మేకర్స్‌కి కొత్త అవకాశాలు కల్పిస్తున్న "కీప్ ఇట్ షార్ట్" ఓటీటీ ప్లాట్‌ఫాం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్టార్ పవర్ కాదు, స్టోరీ పవర్ అనే నినాదంతో రూపొందిన కొత్త ఓటీటీ ప్లాట్‌ఫాం "కీప్ ఇట్ షార్ట్" ఇప్పుడు యువతకు, విద్యార్థులకు ఓ గొప్ప వేదికగా మారుతోంది. ప్రముఖ టెక్ సంస్థ సినీస్టార్ టెక్నాలజీస్ రూపొందించిన ఈ వేదిక, యువ కంటెంట్ క్రియేటర్లకు వ్యాపార ఆధారిత, డేటా నడిచే ఓటీటీ అవకాశాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వేదికను ప్రవేశపెట్టిన సంస్థ సీఈఓ నాగేందర్ మాట్లాడుతూ చిన్న చిత్రాలకు మార్కెట్ విలువను గుర్తించే పరిసరాలు దొరకడం లేదు. కథకు న్యాయం చేసే ఓ వేదిక అవసరమని భావించి ఈ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించామని తెలిపారు. ఇది హైప్‌కు బదులు ప్రేక్షకుల స్పందన ఆధారంగా పని చేస్తుంది. ఇందులో విద్యార్థుల కంటెంట్‌కి వ్యూహాత్మక మద్దతుతో కూడిన స్థిరమైన అవకాశాలు లభిస్తాయి," అని ఆయన వివరించారు. ఈ ప్లాట్‌ఫామ్ ప్రత్యేకత ఈపీఎస్(ఎంగేజ్మెంట్ %-%పెర్ఫార్మన్స్ %-%స్ట్రాటజీ) అనే సాంకేతికత. ఇది ప్రేక్షకుల ప్రవర్తన, భౌగోళిక ప్రాధాన్యత, లాభదాయకత ఆధారంగా కథల బలం అంచనా వేసే టూల్. దీంతో యువ కథనాలు మార్కెట్‌కు దగ్గరవుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. క్యాంపస్‌ల నుంచే ఓటీటీ విప్లవం వస్తుంది" అని పేర్కొన్న నాగేందర్, విద్యార్థులు డేటా విశ్లేషణలో శక్తివంతంగా ఉండటంతో పాటు, క్రియేటివిటీ, డిజిటల్ టూల్స్‌లో ముందున్నారని చెప్పారు. గేట్‌కీపింగ్‌ల వంటి వ్యవస్థల వల్ల కథలకు బదులు సెలబ్రిటీలకే ప్రాధాన్యత ఇస్తున్న పురాతన మీడియా మాదిరి కాకుండా, ఈ వేదిక కథకు ముఖ్యం ఇస్తుందని చెప్పారు. కల్పిత కథలు కాదు, ఖచ్చితమైన డేటా ఆధారంగా నిర్మిత కథనాలే ఇక్కడకి ప్రాధాన్యం. విద్యార్థులకు క్రియేటివిటీ, స్వేచ్ఛ, డేటా ఆధారిత వ్యవస్థ అందించాలనే లక్ష్యంతో "కీప్ ఇట్ షార్ట్" రూపొందించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేదిక యువ రచయితలు, కంటెంట్ క్రియేటర్లకు ఒక కొత్త ఒరవడిని తీసుకురానుంది. భవిష్యత్‌లో ఇది భారతీయ ఓటీటీ రంగాన్ని విద్యారంగంతో కలిపే బ్రిడ్జ్‌గా మారే అవకాశముంది.



# లబ్ధిదారులకు రూ. 32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొంపల్లి, మేజర్‌న్యూస్ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కార్యాలయంలో మొత్తం 83 మంది లబ్ధిదారులకు రూ. 31,99,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. 125 డివిజన్లో ఏడుగురు లబ్ధిదారులకు రూ. 2,56,000, 126 డివిజన్లో ఏడుగురు లబ్ధిదారులకు రూ. 3,47,000, 127 డివిజన్లో ఐదుగురు లబ్ధిదారులకు రూ. 76,500, 128 డివిజన్లో నలుగురు లబ్ధిదారులకు రూ. 1,14,500, 129 డివిజన్లో ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ. 3,09,000, 130 డివిజన్లో 9 మంది లబ్ధిదారులకు రూ. 3,39,000, 131 డివిజన్లో 8 మంది లబ్ధిదారులకు రూ. 4,18,500, 132 డివిజన్లో 13 మంది లబ్ధిదారులకు రూ. 4,96,000, నిజాంపేట కార్పొరేషన్ నలుగురు లబ్ధిదారులకు రూ. 1,82,000, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ, ఇతరులకు చెందిన 18 మంది లబ్ధిదారులకు రూ. 6,61,000/- సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆయా డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. "ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమయానికి ఆర్థిక సాయం అందేలా చూస్తున్నాంమని, ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం తరఫున ఈ సాయం ఎంతో అవసరమవుతుంది" అని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కె.ఎం.గౌరీష్, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, గాజుల సుజాత, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో...నోట్ బుక్స్ పంపిణీ



కాప్రా, మేజర్ న్యూస్: వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో దాతల సహకారంతో సోమవారం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతులు మీదుగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్తా, కార్య నిర్వాక కార్యదర్శి గంప కృష్ణ గుప్తా, దాతలు పెద్ది నాగరాజు గుప్తా, అమర కృష్ణ గుప్తా, అనుములు నర్సింగ్ రావు గుప్త, బచ్చు నగేష్ గుప్తా, రాయల శ్రవణ్ కుమార్ గుప్తా, రాయికంటి ముత్యాల గుప్తా, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, చందా సంతోష్ గుప్తా, కూర శ్రీనివాస్ గుప్తా,ఎనిశెట్టి మురళి గుప్తా, వి బి వి కృష్ణ గుప్తా, వై వి యు నాగేశ్వర రావు గుప్తా, మాచర్ల హను మంతరావుగుప్తా, లింగా రామచంద్ర గుప్తా, చంద్రగిరి తారకేశ్వర్ గుప్తా, బెల్దే భగవాన్ గుప్తా, దిడిగం కైలాసం గుప్తా, రాయల సంతోష్ గుప్తా, అర్థం శ్రీనివాస్ గుప్తా, జగ్గయ్య గారి బాలలింగం గుప్త, రాజూరి జగదీష్ గుప్తా, బిల్దే నాగరాజు గుప్తా, సముద్రాల హరినాథ్ గుప్త, ఉపాధ్యక్షులు తాటి శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి బాచెల్లి నవీన్ గుప్తా, కార్య వర్గ సభ్యులు మిర్యాల అరుణ్ గుప్త, సభ్యులు కందే శివగుప్త కూర శ్రీనివాస్ గుప్త, నాయకులు డప్పు గిరిబాబు, మహేష్ గౌడ్, బోడిగే రాజు, ఎనికిరాల నర్సింహా, బాల రాజు రవి, ప్రధానోపాధ్యాయు రాలు నందిని పాల్గొన్నారు

# డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్, కార్పొరేటర్ రాగం పాదయాత్ర



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గోపినగర్, నెహ్రూనగర్, లింగంపల్లి, పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు. బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్ . కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు, పలు కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్, పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు, అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష, ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, యుబిడీ మేనేజర్ విక్రమ్ చంద్ర, యూబిడి డిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, యుబిడీ



ఏంటమలజీ ఏఈ తనూజ, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్, సురేష్, కృష్ణ, యుబిడీ సూపర్వైజర్ గోపాల్, ప్రభాకర్, రేణు, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి : ఎన్.వినయ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ కోరారు. సోమవారం ఆయన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్య క్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాం గుల హక్కుల పోరాట సమితి ఇంచార్జి మారి గారి నర్సింహ, రమేష్, అల్లాజీ, రాజిరెడ్డి, బి.లక్ష్మి, వై.రాము తదితరులు పాల్గొన్నారు

## బాలనగర్ డివిజన్ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలనగర్ డివిజన్లో పెండింగ్ పనులు కూడా పూర్తిచేసి అత్యంత సుందరంగా ఈ కాలనీలు తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్లోని శ్రీశ్రీ నగర్, ఇందిరా నగర్ బస్తీలో పర్యటించి ప్రజల సమస్యల తెలుసుకుని సమస్య పరిష్కారం దిశగా అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు... ఈ సందర్భంగా బస్తీల్లో నెలకొన్న డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సదుపాయాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్ రూపురేఖలు మారాయని ఒకప్పుడు ఈ ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలైన డ్రైనేజ్, రోడ్లు, విద్యుత్ వ్యవస్థలు ఉండేవి కావని అన్నారు. మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కాలనీ రూపురేఖలు మార్చామని అన్నారు... ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ మొదలగు అన్ని విభాగాల అధికారులు బస్తీ వాసులు పాల్గొన్నారు..

## తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను విశ్వ వ్యాప్తం చేయాలి

### కనకదుర్గ నృత్య విభావరి వార్షికోత్సవ వేడుకలలో మధుసూదనాచారి




రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 7 : తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి అన్నారు. సోమవారం రవీంద్ర భారతిలో కనకదుర్గ నృత్య విభావరి 43వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాచిన వారసత్వ సంపదైన కళలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. కళలను కాపాడుకోవడానికి సంస్కృతిక సంస్థలు క్రియశీలక పాత్ర పోషించాలన్నారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో అక్కినేని నాటక కళాపరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు, కథ కళాక్షేత్ర డైరెక్టర్ అంజుబాబు, తెలుగు యూనివర్సిటీ ప్రొఫెసర్ వనజా ఉదయ్, యువ కళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మి నారాయణ, తెలుగు విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యురాలు నిర్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# హైటెన్షన్ వైర్ల తొలగింపుకు కృషి చేస్తున్నాం:లంకాల దీపక్ రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని పలు బస్తీల ఇండ్లపై నుండి వెల్తున్న హైటెన్షన్ విద్యుత్ లైన్‌ను వెంటనే తొలగించాల్సిన అవసరముందని బీజేపి పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్ష్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు తంగెళ్ళ పల్లి లక్ష్మన్ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన సమస్యలపై పోరాటం కార్యక్రమంలో లంకాల దీపక్ రెడ్డి పాల్గొని ఎస్‌పీఆర్‌హిల్స్ నుండి కార్మికనగర్ వరకు వైర్ల దగ్గరలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న ప్రజలుతో చర్చించి సంతకాలు సేకరించారు. అనంతరం దీపక్ రెడ్డి మాట్లాడుతూ హైటెన్షన్ వైర్లు ఇంటి పైకప్పు దగ్గరలో నుండి వెళ్ళడం కారణంగా మరణాలు చోటుచేసుకోవడంతో పాటు ఎంతో మంది గాయాల పాలవుతున్నారు. వీరు ఎదుర్కుంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే వెంటనే హైటెన్షన్ లైన్ తొలగించి అండర్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేయాల్సిన అవసరముంది ఆ దిశగా బీజేపీ పార్టీ కృషి చేస్తుందని లంకాల దీపక్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా టీజీట్రాన్స్‌కో మెట్రో జోన్ ఛీఫ్ ఇన్‌జనీర్‌ను కలిసి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు లక్ష్మణ్, నేతలు ప్రేంకుమార్, కొలను సత్యానారాయణ, రాందారి బాబా, భరత్ గౌడ్, చింటు, రామకృష్ణ , శ్రీనివాస్ రెడ్డి, నగేష్ , కిషోర్, విశాల్ సింగ్, శంకర్, కాశి, భాస్కర్, గణేష్ , అనిల్,గోపాల్, ప్రశాంత్, శివ, షేరే ఆలం, మహేందర్, శ్యామ్, సునిత, సౌభాగ్య లక్ష్మి తదితరలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో–కళాశాలల్లో సేఫ్ట్ క్లబ్‌ను ప్రారంభించిన నగర పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని,రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా హైదరాబాద్ నగర పోలీసులు,తెలంగాణ ప్రభుత్వంతో కల్సి విద్యా సంస్థలు,స్వచ్ఛంధ సంస్థల సహకారంతో సేఫ్ట్ క్లబ్ కార్యక్రమాన్ని సోమవారం ఏ.వి. కాలేజీలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డి.సి.పి. శిల్పవల్లికూడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్లబ్ పిల్లలను కట్టడి చేయడంకోసం కాదు,వాళ్ళను శక్తివంతంగా తయారు చేస్తుందని, పిల్లలకు భద్రత ఏలా ఉండాలి,అందుకు ఏం చేస్తే బాగుంటుందని, నేర్పడానికి ఇది మంచి అవకాశమన్నారు. ఈ క్లబ్ విద్యార్థుల్ని బాధ్యతతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నంఅని, ఇది కేవలం క్లాస్ రూమ్ కార్యక్రమాలకుకాదని, జీవితానికి అవసరమై పాఠాలు నేర్పేదన్నారు. ప్రతి స్కూల్,కాలేజీకూడ ఇది ఏర్పాటు చేయాలని, విద్యార్థులు డిస్ట్రక్షన్‌కు దూరంగా ఉండాలని, క్రమశిక్షణ,కృషితో జీవితంలో విజయం సాధించవచ్చుని, ఈ క్లబ్ యువతను చెయింజ్ ఏజెంట్‌గా తయారు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఏ.వి. కాలేజీ



ప్రిన్సిపాల్ రాజలింగం ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌కు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఅకడ్షిక్షన్ థెరిపిస్ట్ దేవికా, ఏస్బీబి ప్రతినిధి ఆశిష్ చక్రవర్తిలు పాల్గొని,విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమ ంలో సెయింట్ థెరిసా కాలేజీ,భారత్ స్కౌట్స్,అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైదేహినగర్ నార్త్ కాలనీ అభివృద్దికి సహకరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి, జలమండలి అధికారులకు కాలనీ వాసుల కృతజ్ఞతలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొంత మంది డివిజన్ ప్రసిడెంట్‌లతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గం లోని వివిధ డివిజన్‌లలోని కాలనీలలో ఉన్నటువంటి సమస్యలు, ఇబ్బందిగా ఉన్న డ్రైనేజీ సమస్యలను గత ఫిబ్రవరి 25వ తేదీన కాలనీల వాసులు వివరించారు. ముఖ్యమైనటువంటి కాలనీలలో కొత్త డ్రైనేజీ పైప్ లైన్ గురించి, వాటి మంజూరు గురించి వినతి పత్రం అందజేశారు. దానిలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలోని రోడ్ నెంబర్ 8/1 వరకు అవసరమైన చోట్ల కొత్త డ్రైనేజీ పైప్ లైన్ వేయడానికి నిధులు మంజూరు కావడం జరిగిందని అతిత్వరలో పనులు ప్రారంభిస్తామని జలమండలి మేనేజర్ సిరివెన్నెల తెలియజేశారని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ధ్యక్షుడు పోగుల రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి, జలమండలి ఎండి అశోక్‌రెడ్డి, జలమండలి డి.జి.యం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల కు పోగుల రాంబాబు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ కాలనీ నివాసితులు కొత్త డ్రైనేజీ లైన్ వేయబోతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆనందాన్ని వ్యక్తం చేస్తు కాలనీ అసోసియేషన్ సభ్యులు రాజేందర్‌రెడ్డి, వేణుగోపాల్, ప్రసాద్, అన్నంరాజు శ్రీనివాస్, ప్రభాకర్, చక్రధర్, కృష్ణ, కోటేశ్వరయ్యలతో పాటు వీధిలోని ఇండ్ల యజమానులు వెంకటరామిరెడ్డి, ఖలీల్, ప్రసాద్, ఆంజనేయులు, లక్ష్మణరావు, రాములు, వెంకటమోహన్, అనిల్ పాల్గొనగా కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబు మాట్లాడుతూ వైదేహినగర్ నార్త్ కాలనీలోని వివిధ రోడ్లలో ఉన్న డ్రైనేజీ సమస్యలు, మరమ్మతులు, వేయవలసిన కొత్త డ్రైనేజీ పైప్ లైన్ల గురించి కూడా మేనేజర్ తో చర్చించామని, వారు స్పందించి సాధ్యమైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత దివంగత నేత టి. లక్ష్మినారాయణ దశదిన కర్మకు తరలివచ్చిన ఆత్మీయులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ టి. ఆంజయ్యకు అత్యంత సన్నిహితుడు,పి.ఏ. దివంగత నేత తాడికొండ లక్ష్మినారాయణ అలియాస్ జై హనుమాన్ గత నెల 28వ తేదిన అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. టి. లక్ష్మినారాయణ దశదిన కర్మ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం చిక్కడపల్లిలోని వి.ఎస్.టి. ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ముందుగా కుటుంబ సభ్యులు, బంధువులు అనంతరం మిత్రులు,ఆత్మీయులు, బస్తీవాసులు తరలివచ్చి, పూలు సమర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టి.పి.సి.సి.కార్యదర్శి పాశం రాజేందర్ యకాదవ్,రైల్వే టి.టి.ఈ. అనిల్‌కుమార్,రాష్ట్ర బి.సి. సెల్ నాయకులు నాగేశ్వర్‌రావు,ఎం. నర్సింగ్‌రావు తదితరులు విచ్చేసి,ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి,ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రత్యేకంగా దివంగత నేత టి. లక్ష్మినారాయణ నీతి,నిజాయితీకి మారుపేరుగా నిలిచారని,ఆయన



సాక్షాత్తూ అప్పట్లో రాష్ట్ర ముఖ్యమంత్రికి,కేంద్ర మంత్రికి అత్యంత సన్నిహితుడికి,పి.ఏ.గా పనిచేసినప్పటికి మరణించేవరకు అద్దె ఇంట్లోనే కాలం గడిపారని,అంతటి ప్రముఖ వ్యక్తివద్ద పి.ఏ.గా పనిచేసినప్పటికి, సొంత గూటికి లేని వ్యక్తిగా మిగిలిపోయి, చివరికి అద్దె ఇంట్లోనే మృతి చెందడం ఆయన నీతి,నిజాయితీకి మారుపేరుగా నిలిచిందని పలువురు శ్లాఘించారు. ప్రతి రోజు సుందరయ్య పార్కులో వాకింగ్ చేస్తూ, ప్రతి ఒక్కరిని జై హనుమాన్ అంటూ ఎంతో ఆత్మీయంగా, అప్యాయతగా పలకరించి,అందరిచేత మంచి ఆదరణను చూరగొనే వ్యక్తిఅని, ప్రతి ఏటా హనుమంతుడికి వివాహంనుకూడ ఎంతో ఘనంగా నిర్వహించడంవల్లనే, ఆయనను ముద్దుగా జై హనుమాన్ అనే పేరుతో ముద్దుగా పిలిచేవారని పలువురు శ్లాఘించారు.

# పద్యకవి చిక్కారామదాసు ఇకలేరు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃసహస్ర పద్యకంఠీరవ బిరుదాంకితుడు, పద్యకవి చిక్కారామదాసు (76)అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతిచెందారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడ్తున్నారు. తెలుగు సాహిత్యక ఛాపీఠం సంస్థను 15సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసి పద్యకవులకు ఓ వేదికను కల్పించడమే గాక, పలువురు సాహితీవేత్తలకు , కళాకారులకు పురస్కారాలను అందించారు.ఆయన పుట్టినరోజునే ఆయన మరణించడం కాకతాళీయంగా జరిగింది.సోమవారం జరిగిన చిక్కారామదాసు అంతిమయాత్రలోఎమ్మెల్సీ ,కేంద్రసాహిత్యఅకాడమీ గ్రహీత ప్రజాకవి గోరటివెంకన్న తో పాటు కవులు,కళాకారులు పాల్గొని ఘననివాళులు అర్పించారు.పెద్దూరి వెంకటదాసు, మౌనశ్రీమల్లిక్, పొన్నం రాజయ్య,డా.సమ్మన్న,చిక్కాదేవదాసు, చిక్కాశంకర్, బ్రహ్మానందం,బోయినభాస్కర్, పట్నాల అశోక్,బింగినరేందర్‌గౌడ్,బాలరాజు గౌడ్,డా.బోయిగోపితో పాటు పద్మశాలి సామాజిక వర్గం నేతలు, కుటుంబసభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని చిక్కారామదాసుకు ఘననివాళులు అర్పించారు.

## ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధే ధ్యేయం

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ నియోజకవర్గం సమగ్రా భివృద్ధే తన ధ్యేయమని స్థానిక శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రూ 52 లక్షల వ్యయంతో శ్రీ రాఘవేంద్ర నగర్ లోని 4 వీధుల్లోనూ, అలాగే రాజీవ్ నగర్ లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడు తూ..నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలోని కాలనీ లు, మురికివాడలలో వివిధ అభివృద్ధి పనులు చేపడు తున్నానని తెలిపారు. శ్రీ రాఘవేంద్రనగర్ లో నెలకొన్న మంచినీటి సమ స్యను త్వరలోనే పరిష్కరిస్తానని చెప్పారు. తదనంతరం సిమెంటు రోడ్లు కూడా వేయి స్తానని ఎమ్మెల్యే హామీనిచ్చా రు. తమ కాలనీలో చాలాకా లంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్ లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్ బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు శ్రీ రాఘవేంద్రనగర్, రాజీవ్ నగర్ కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ బీఆర్ఎస్‌దే

## – మాగంటి వజ్రనాథ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. గత 15 యేండ్లుగా అలుపెరగని పోరాటం చేసి ప్రజా సమస్యల పరిష్కారినికి పెద్ద పీట వేస్తు తుమ్ముడు మాగంటి గోపీనాథ్ చేసిన కృషిని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ఎన్నటికి మరచిపోలేరు. ఇక్కడ రానున్న ఎన్నికల్లో ముమ్మాటికి బీఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుందని మాగంటి వజ్రనాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాడ్డ నాటి నుండి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వంతోడు వదిలి జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రానున్న ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్‌కు తోడుగా నిలుస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బస్వరాజ్, ప్రహలాద్, శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం
8 జూలై 2025

# రాందేవ్ రావ్ హాస్పిటల్‌కు అవార్డుల పంట

● రాందేవ్ రావ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కమలాకర్‌కు అబ్దుల్ కలాం అవార్డు ● రాందేవ్ రావు హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబుకు ఎక్స్‌లెన్సీ అవార్డు

● వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఫిజీషియన్లకు అవార్డులు









కూకట్ పల్లి మేజర్ న్యూస్: ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా బి సి రాయ్ మెడికల్ ఎక్సెలన్స్, ఏ పి జె అబ్దుల్ కలం మెడికల్ ఎక్సెలెన్స్ అవార్డులను యాక్ట్ నౌ ఫౌండేషన్ ద్వారా రాందేవ్రావు హాస్పిటల్ లో పని చేస్తున్న అత్యంత అనుభవం సేవ నిరుత కలిగిన మహోన్నతమైన 28 మంది డాక్టర్లను సత్కరించి గౌరవించడం జరిగింది. దీనిలో భాగంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ 57 సంవత్సరాలు దేశ రక్షణ లో మరియు వైద్య రంగం లో అపార అనుభవం కలిగినందుకు లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు తో సత్కరించారు. డాక్టర్ ఛాయాదేవి లివింగ్ లెజెండ్ అవార్డుతో సత్కరించారు. స్త్రీ, ప్రసుతి విభాగం లో 55 సంవత్సరాల అనుభవం ఉన్నందున ఈ అవార్డు ఇచ్చి సత్కరించారు. రాందేవ్ రావ్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న డాక్టర్లు డాక్టర్ ఐ ధనలక్ష్మి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ పి. శ్రీనివాసులు (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ జె సుధారాణి (అనస్థీషియాల్లోజిస్ట్), డాక్టర్ పి భవాని దివ్య (పెడియాట్రిషన్), డాక్టర్ ఎల్ ప్రమోదిని (గైనకాలజిస్ట్), డాక్టర్ ఎం మంజుల (గైనకాలజిస్ట్), డాక్టర్ సుప్రియ (గైనకాలజిస్ట్), డాక్టర్ పి పావని (పాతాలోజిస్ట్), డాక్టర్ రాజీవ్ వర్మ (ఆర్థోపెడిషన్), డాక్టర్ లోకేష్ రెడ్డి (రేడియాలజిస్ట్), డాక్టర్ కార్తీక్ (రేడియోలజిస్ట్), డాక్టర్ మౌనిక (రేడియాలోజిస్ట్),డాక్టర్ స్వాతి రెడ్డి (ఎమర్జెన్సీ ఫిజీషియన్), డాక్టర్ సుమ (ఎమర్జెన్సీ ఫిజీషియన్), డాక్టర్ నాగేంద్ర (పల్మనాలజిస్ట్), డాక్టర్ సైదులు గ్యాస్ట్రో ఎంటరోలాజిస్ట్), డాక్టర్ స్మిత (డెర్మటాలజిస్ట్), డాక్టర్ ధృతి (క్రిటికల్ కేర్), డాక్టర్ స్వాతి (డెర్మటాలజిస్ట్), డాక్టర్ డి రాధ (ఆప్తమాలజిస్ట్), డాక్టర్ మంజుల (ఆప్తమాలోజిస్ట్), డాక్టర్ శ్రీ దివ్య (ఆప్తమాలజిస్ట్), డాక్టర్ సత్యనారాయణ (మెడికల్ ఆఫీసర్) లను ఏపీజే అబ్దుల్ కలాం అవార్డులతో సత్కరించారు. రాందేవ్ రావు హాస్పిటల్ సీఈవో డాక్టర్ ఎన్ యోబును ఎక్స్‌లెన్సీ అవార్డుతో సత్కరించారు.

## కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల విచారణ త్వరలో పూర్తి చెయ్యాలి



చార్మినార్, మేజర్ న్యూస్: కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల విచారణ త్వరలో పూర్తి చెయ్యాలని చార్మినార్ సర్కిల్ -3 ఏఎస్ఓ అస్లాంను బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జీ పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిఈ నెల 14వ తేదీన కొత్త రేషన్ కార్డుల పంపిన కార్యక్రమాన్ని చేపడుతున్న నేపథ్యంలో సోమవారంనాడు చార్మినార్ సర్కిల్-3 ఏఎస్ఓ అస్లాం ఖాన్ ను పులిపాటి రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు కలిశారు. బహదూర్పురా నియోజకవర్గం లోని ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులను త్వరలో విచారణ పూర్తి చేసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజురు చెయ్యాలని క్షోరారు. హైదరాబాద్ జిల్లాలోనే అత్యధికంగా కొత్త రేషన్ కార్డుల కోసం చార్మినార్ సర్కిల్ -3 లోనే దరఖాస్తు చేసుకున్నారని తెలుసుకోవడంతోపాటు ఇవన్నిటివి తొందర్లోనే విచారణ పూర్తి చేయాలని ఆయన కోరారు. దీనికి ఏఎస్ఓ అస్లాం ఖాన్ స్పందిస్తూ ఇప్పటివరకు 44415 కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయని దానిలో 6739 ఆమోదించబడ్డాయని, మరియు 32092 ఇన్స్పెక్టర్ల వద్ద, 1204 తహసీల్దార్ వద్ద, 3802 డి ఎస్ ఓ వద్ద పెండింగ్ లో ఉన్నాయని, అవి త్వరత్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇందిరానగర్ బాలానగర్ మండలం కూకట్ పల్లి నియోజకవర్గం యందు ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ కూకట్ పల్లి మునిరాతి అరుణ్ కుమార్ మాదిగ విచ్చేశారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ మండల్ ఇంచార్జ్ రాస మల్ల యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బాచుపల్లి మండల ఇంచార్జ్ ముత్యపాగ శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కూకట్ పల్లి మండల్ ఇన్చా ర్జ్ శ్రీనివాస్ సాయి మాదిగ, సన్నీ మాదిగ, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు శశి కుమార్ మాదిగ, కురుమయ్య మాదిగ, రాజు మాదిగ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మధు మాదిగ, దగ్గుపాటి వెంకటేష్ మాదిగ వివిధ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాటానికి కృషి చేస్తామని అధికారులు ఓ ప్రకటనలో తెలియజేసారు. సోమవారం కత్బులపూర్ గాజులరామారం సార్కిల్ 25 పరిధిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెఎంసిలో మొత్తం 11 వినతిపత్రాలు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్ విభాగం 6, ఇంజనీరింగ్ విభాగం 3, వెట్టనరి 1 యు బి, డి 1, గాజులరామారం సర్కిల్ 26 లో మొత్తం 10, దరఖాస్తులు స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగము 3, టౌనప్లానింగ్ విభాగము 7 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి సమస్యల పరిస్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్ రెడ్డి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడి గా రామచంద్ర రావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో రామచంద్ర రావు అంచలంచలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామని అన్నారు.

## ఎం.ఆర్.పి.ఎస్. జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఏ. శివకుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఎం.ఆర్.పి.ఎస్. జాతీయ అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆయన నివాసానికి ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర .సెక్రెటరి జనరల్ ఏ. శివకుమార్ ప్రత్యేకంగా మందకృష్ణ మాదిగనుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మిఠాయి తినిపించి జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఇటీవల మందకృష్ణ మాదిగ ప్రత్యేకంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మచేత పద్మశ్రీ అవార్డును అందుకున్న ఫోటోను ప్రత్యేకంగా మెమోంటోను తయారుచేసి,మందకృష్ణ మాదిగకు అందజేసి,తన అభిమానాన్ని చాటుకున్నారు.

## పెట్టుబడిదారుల నుండి అద్భుతమైన స్పందన లభిస్తుంది

### చైర్మన్ దినేష్ పాటిదార్



అమీర్ పేటమేజర్ న్యూస్: క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లేస్‌మెంట్ ఇష్యూకు ఇప్పటికే ఉన్న,కొత్త ప్రముఖ సంస్థాగత పెట్టుబడిదారుల నుండి అద్భుతమైన స్పందన లభించింది, ఇది కంపెనీ భవిష్యత్తు వృద్ధి అవకాశాలు మరియు మొత్తం పనితీరుపై వారి విశ్వాసాన్ని ప్రదర్శిస్తుందని చైర్మన్ దినేష్ పాటిదార్ అన్నారు.ఈ విషయమై ఆయన మాట్లాడుతూ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లేస్‌మెంట్ నుండి వచ్చే ఆదాయాన్ని మధ్యప్రదేశ్‌లోని పితంపూర్‌లో 2.20 ఉత్పత్తి సామర్థ్యంతో దాని అనుబంధ సంస్థ శక్తి ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ ద్వారా గ్రీన్‌ఫీల్డ్ హై ఎఫిషియెన్సీ సోలార్ డిసిఆర్ సెల్ మరియు సోలార్ పివి మాడ్యూల్స్ తయారీ కర్మాగారాన్ని స్థాపించడానికి ఉపయోగించబడుతుం దని,సోలార్ డిసిఆర్ సెల్‌ల యొక్క అంతర్గత తయారీ వెనుకబడిన ఇంటిగ్రేషన్‌ను మెరుగుపరుస్తుం దన్నారు.మొత్తం విలువ గొలుసుపై ఎక్కువ నియంత్రణను అనుమతిస్తుందని,తద్వారా కంపెనీకి ప్రయోజనం చేకూరుతుందన్నారు.క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లేస్‌మెంట్ ఇష్యూకు వచ్చిన ఉత్సాహభరితమైన ప్రతిస్పందనతో మేము చాలా సంతోషిస్తున్నామన్నారు.దీని ద్వారా రూ.292.60 కోట్లు సేకరించమని,ఈ విజయవంతమైన నిధుల సేకరణ మా పెట్టుబడిదారులు మా వ్యాపార నమూనా మరియు వృద్ధి వ్యూహంపై కలిగి ఉన్న నమ్మకాన్ని నొక్కి చెబుతుందన్నారు.మా వృద్ధి చొరవలను ముందుకు తీసుకెళ్లడానికి మరియు అన్ని వాటాదారులకు విలువను పెంచడానికి ఈ నిధులను ఉపయోగించుకోవడానికి తాము ఆసక్తిగా ఉన్నామన్నారు.శక్తి పంప్స్ తన పెట్టుబడిదారుల నిరంతర మద్దతు కోసం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందని,కంపెనీకి ఆశాజనకమైన భవిష్యత్తును అంచనా వేస్తుందని అన్నారు.

# మధురానగర్‌లో ‘వరుస దొంగతనాలు’

**కొందరు బాలురు బృందంగా ఏర్పడి చిల్లర దొంగతనాలు**

**-ఆదిలోనే అరికట్టకపోతే మున్ముందు ప్రమాదమని స్థానికుల ఆందోళన**







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఇటీవల వరుస దొంగతనాలు పెరిగిపోయాయి. స్థానికంగా (ముఖ్యంగా ఎఫ్ అండ్ జి బ్లాకుల్లో) ఉండే కొందరు పిల్లలు (సుమారు అయిదు మంది) కలిసి ఒక బృందంగా ఏర్పడి ఈ విధంగా దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఇప్పుడే వీరిని అడ్డుకోకపోతే మున్ముందు సమాజంలో పెద్ద నేరస్థులుగా మారే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా ఈ దొంగల బృందం చేస్తున్న దొంగతనాల్లో కొన్నిచోట్ల దొరకిపోవడంతో బాధితులు పోలీసులకు అప్పగించడం కూడా జరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విధంగా దొంగలు జూన్ 7న జి-92లో బిల్డింగ్‌పై నుండి ఇనుప సామాగ్రిని ఎత్తుకెళ్లారని, జూన్ 15న జి-95లో సైకిల్ దొంగతనం, జూన్ 18న హెచ్-5 మొదటి అంతస్తు గ్రిల్‌లో నుండి దూరి దొంగతనానికి పాల్పడుతుండగా వాచ్‌మన్ పట్టుకుని పోలీసులకు అప్పగించారు. జూలై 3న జి-96లో సినిమా డబ్బింగ్ వారు పట్టుకుని 100 కు డయల్ చేసి పోలీసులకు అప్పగించారు. జూలై 7న తెల్లవారు ఝామున 4 గంటలకు జి-32 నుండి 34 వరకు గల బిల్డింగుల్లో (జూపిటర్ టవర్స్‌లో) సైకిల్ దొంగతనం చేసినట్లు స్థానికులు వాపోయారు. దొరికిన ప్రతిసారి పిల్ల దొంగలే కదా అని మందలించి వదిలిపెడుతుండడంతో వారు కూడా తమను ఏమీ చేయరులే అనే ధోరణితో తిరిగి దొంగతనాలకు పాల్పడుతున్నారని కొందరు అభిప్రాయపడుతున్నారు.

**కౌన్సిలింగ్ అవసరం....** బాల్యంలోనే నేరాలకు పాల్పడే వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వకపోతే మున్ముందు వారు అనేక నేరాలకు పాల్పడి సమాజంలో నేరస్తులుగా మారడమేగాక వారి భవిష్యత్తును నాశనం చేసుకోవడంతోపాటు సొసైటీకి తలనొప్పిగా మారే ప్రమాదం ఉంటుందని పలువురు మానసిక నిపుణులు పేర్కొంటున్నారు. అంతేగాక వారి తల్లిదండ్రులను కూడా పోలీసులు స్టేషన్‌కు పిలిపించి గట్టిగా చెప్పాల్సిన అవసరం ఉంటుందని వారు పేర్కొంటున్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ, ఇటువంటి వారిపై ఓ కన్నేసి ఉంచాలని, తద్వారా తమను గమనిస్తున్నారనే భయం కూడా వారిలో ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

**పరిసర కాలనీలకు విస్తరించిన దొంగతనాల పరంపర....** మధురానగర్‌లోనే గాక ఈ చిల్లర దొంగలు పరిసర కాలనీలైన సిద్ధార్థనగర్, వెంగళరావునగర్, కళ్యాణ్‌నగర్ ఫేస్-1 తదితర కాలనీల్లో కూడా దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆయా కాలనీల బాధితులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు శ్రద్ధ వహించి ఈ దొంగలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# చెట్లను నరికేసి, జీవరాశుల మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

- **సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి**
- **ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన చర్లపల్లి కాలనీల సమాఖ్య సభ్యులు**




కాప్రా, మేజర్ న్యూస్: వందేళ్ల మర్రిచెట్టు నరికివేత, జీవరా శుల మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి కోరారు. సోమవా రం ఆయన మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ..చెట్లను కాపాడాలని, అడ్డగోలుగా వృక్షాలను నరికేసి జీవరాశుల మృతికి కారకులైన వారు ఎంతటి వారైనా వదిలి పెట్టొద్దని కోరారు. అటవీ చట్టాల ప్రకారం కారకులైన వారిపై పెద్ద మొత్తంలో జరిమానాలు విధించి కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు కొండగళ్ల అశోక్, కందుల సత్యనారా యణ, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ, ఉపేందర్, శారదాంబ, సరోజిని, వర లక్ష్మి, రాధిక, సుశీల, శైలజ, విజయ, వాణి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో అనాథ విద్యార్థినికి ఆర్థిక సాయం




కొంపల్లి మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం దాత గంజి శివ రామకృష్ణ సహకారంతో గీతం కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న విద్యార్థినికి ప్రవళిక కు రూ.10,000 ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ ప్రవళిక తండ్రి అనారోగ్యంతో చనిపోవడంతో తల్లి మతిస్థిమితి సరిలేనందున ఇల్లువదిలి వెళ్ళిపోయింది. పిల్లల ఆలన పాలన సుజాత (పిల్లల నానమ్మ) చూసుకుంటుంది. సుజాతకి కొంత కాలంగా అనారోగ్య బారినపడి ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇద్దరు పిల్లలకు గత 3 సంవత్సరాల నుంచి ట్రస్ట్ ద్వారానే విద్యకు దూరం కాకుండా దాతలు సహకారంతో ఆర్థిక సహా యం అందజేస్తున్నాము. ప్రవళిక కాలేజీకి సంబంధి ంచిన మొత్తం ఫీజులు రూ. 23,000, మొదట విడతలో రూ 10,000 ట్రస్టు ద్వారా ఆర్థిక సహా యం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో శం కర్ గోవింద్, లక్ష్మారెడ్డి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి శవం స్వాధీనం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుర్తు తెలియని 45-50 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి శవం లభించిందని,సబ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నాంపల్లి యూసుఫెన్ దర్గా సమీపంలోని మహబూబ్ లాడ్జి ప్రాంతంలో 5’2 ఏత్తుగల హిందూ మతానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తి శవం పడినట్లు స్థానికులు పోలీస్ స్టేషన్‌కు తగిన సమాచారం అందించడంతో, తమ సోలీసులు సంఘటన స్థలానికివెళ్ళి శవ పంచనామాచేసి,అనంతరం మృత దేహన్ని ఉస్మానియా మార్చురీలో భద్రపరిచినట్లు,మృతుడి సంబంధితులు ఏవరై నా ఉంటే, వారు నేరుగా తమ పోలీస్ స్టేషన్‌కువచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఎస్.ఐ . తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 8712661281 అనే నెంబర్‌ను సంప్రదిం చాలని ఎస్.ఐ. తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# మీరు..ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలి

**తాడూరి గగన్ కుమార్**



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ డాక్టర్ ఏ.ఎస్ రావు నగర్ డివిజన్, జై జవాన్ కాలనీలో జిహెచ్ఎంసి కి చెందిన 10 కమర్షియల్ షెటర్స్ విషయంలో భాగంగా జిహెచ్ఎంసికి చెందిన ఇట్టి 10 కమర్షియల్ షెటర్స్ పై ప్రైవేట్ వ్యక్తులు/అసోసియేషన్ పై టాక్స్ అసెస్మెంట్ చేసిన నాటి కాప్రా సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహించిన నాగేందర్ పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కోరారు. జూన్ 20 తేదీన కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను ఆయన సమాచారం హక్కు చట్టం ప్రకారం సమాధానాన్ని అడిగారు. దీనికి సంబంధించిన విజిలెన్స్ ఎంక్వయిరీ రిపోర్టు, తీసుకున్న చర్యలు కాపీలు ఇవ్వాలని కోరారు.

# 282వ జీవోను వెంటనే రద్దు చేయాలి

**బివి సత్యనారాయణ, జి.శ్రీనివాసులు**



కాప్రా, మేజర్ న్యూస్: కార్మికులను కట్టు బానిస లుగా చేసే 282వ జీవోను వెంటనే రద్దు చేయాలని చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్ష, కార్యదర్శులు బివి సత్యనారాయణ, జి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వివిధ కంపెనీల ముందు 282 జీవో కాపీలను వారు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ..నాలుగు లేబర్ కోడ్ లు అమలులో భాగంగానే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా 282 జీవో ను జారీ చేస్తూ ఎనిమిది గంటల పని దినము స్థానంలో 10 గంటలు చేయా లని ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. ఇది కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా ను, కార్మికులను కట్టు బానిస లుగా చేసి, వెట్టి చాకిరి చేయించుకునే దానికి ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిరాక్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కేఎస్ మణికంత, ఎస్ పియం ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి టి.నర సింహ, హై క్యూబ్ ఎంప్లా యిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సంతోష్, 3డి ఫోమ్ కట్ ప్రధాన కార్యదర్శి బి.ఆదాం, కార్మికులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం అవలభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాన్ని ప్రతిఘటించడంలో భాగంగా కార్మిక సంఘాలు చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెలో మనమంతా పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని కార్మిక శాఖ యూనియన్ నాయకులు కార్మికలును విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ అశోక్, జీహెచ్ఎంసీ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ నగేష్ సోమవారం కార్మికలకు కరపత్రం అందజేస్తు మే 20న జరుగాల్సిన సమ్మెను పహల్గాం దాడి కారణంగా వాయిదా వేయడం జరిగింది. కార్మికులకు తీవ్ర నష్టం కల్గించే 4 లేబర్ కోడ్స్ విధానాన్ని వ్యతిరేకిస్తు జూలై 9వతేదిన జరుగు దేశవ్యాప్త సార్వతిక సమ్మెలో అధిక శాతం కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ జోన్ సీపీఎం పార్టీ నేత సాయి శేషగిరి, సంఘాల నాయకులు అశోక్, నగేష్ ,స్వామి, సుగుణమ్మ, తులసిబాయి తదితరలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న రూ 8,200వేల కోట్ల స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

### బ్యాగారి వెంకటేష్ ,యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

కాప్రా, మేజర్ న్యూస్: పెండింగ్ లో ఉన్న రూ 8200 కోట్ల స్కాలర్ షిప్ రియంబర్స్ మెంట్ ని విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం యుఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో గత 10 యేండ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్ ,స్కాలర్ షిప్స్ 8200 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ఆ నిధులు విడుదల చేయక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం మరింత శ్రద్ధ పెట్టాలన్నారు.కార్పొరేట్,ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతు న్నారని, వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు చట్టం చేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వల్ల




పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు చదువుకు దూరమవుతున్నా రని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వ హిస్తామని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, విద్యార్థులు పాల్గొన్నారు

## ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




మియాపూర్,మేజర్ న్యూస్ : ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని శేరిలింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ, ఏఐటీయూసీ చందు, ఏఐటియుసి దానయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మతోన్మాదులకు అనుకూలంగా పనిచేస్తుందని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని అన్నారు. కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. శ్రామిక వర్గానికి ఉపాధి లేకుండా చేస్తున్నది సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి కానీ పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకుంటుంది కావున రేపు 9 న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను యావత్తు ప్రజలు సమ్మెలో పాల్గొనాలని వామపక్ష కార్మిక సంఘాలు ఐక్యవేదిక పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తుకారం నాయక్ రాంబాబు వెంకటేశ్వరరావు రామకృష్ణ రాములు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే మహిళల ప్రభుత్వం : టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్

మాదాపూర్,మేజర్ న్యూస్ : ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే మహిళల ప్రభుత్వమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ అసోసియేషన్ కార్యాలయంలో అదేవిధంగా హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సమైఖ్య సంఘాల ప్రతినిధులతో జగదీశ్వర్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సూచించారు.ఇందిరమ్మ ప్రభుత్వం గత ప్రభుత్వంలా కాదు. ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని అన్నారు.పేద వారు అయి వుంటే చాలు అదే ఇందిరమ్మ మహిళ స్వశక్తికి అర్హులు అని,గత ప్రభుత్వం పదేండ్లలో చేయలేనిది మన కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లోనే చేసి చూపించిందని



అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జివి రెడ్డి,రాజేష్,ప్రసాద్,నర్సింహ గౌడ్,మల్లారెడ్డి,సత్యం, మహిళలు లక్ష్మీ,అనిత తదితరులు పాల్గొన్నారు.

## గంగారం భక్తాంజనేయ ఆలయంలో హుండీలు చోరీ



చందానగర్,మేజర్ న్యూస్ : గంగారంలోని భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలోని రెండు హుండీలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పూజారి ఆదివారం రాత్రి 8 గంటల 30 ఆలయంలో పూజా కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని ఇంటికి వెళ్ళిపోయాడు.కాగా సోమవారం ఉదయం 4 గంటలకు ఆలయ కాపలాదారుడు కుమ్మరి రవి ఆలయంలోకి వచ్చి చూడగా రెండు హుండీలను ఎత్తుకెళ్లారు. ఆ హుండీలను పక్కనే ఉన్న గంగారం పెద్ద చెరువు వద్దకు తీసుకెళ్లి రెండు హుండీలను పగలగొట్టి అందులో ఉన్న కానుకలను దోచుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆలయ పూజారులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.హుడిలో సుమారు రూ.30 వేల నగదు ఉంటుందని తెలిపారు.

## డ్వాక్రా మహిళలకు రుణాలపై ప్రభుత్వం వడ్డీ మాఫీ

### హర్షం వ్యక్తం చేసిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలపై ప్రభుత్వం వడ్డీ మాఫీ చేయడం హర్షణీయమని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు.సోమవారం చందానగర్ వేముకుంట మహిళా భవన్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మహిళా సమాఖ్య సభ్యులు,టౌన్ లెవల్ ఫెడరేషన్ సభ్యులు నగరంలోని మహిళలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆమె కోరారు.మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఉద్ఘాటించారు.

## బీజేపీ నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు



నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నూతన అధ్యక్షులు ఎన్.రామచంద్రరావును కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు బడుగు సతీష్.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

మంచాల, మేజర్ న్యూస్ (జులై 07) : మాదిగల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, ఎస్సీ వర్గీకరణ సాధించడం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంతో పాటు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లాటి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ.. 1994 సంవత్సరంలో ప్రకాశం జిల్లాలో స్థాపించబడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. సమాజంలో తరతరాలుగా మాదిగలకు విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలలో జరుగుతున్న అన్యాయాన్ని, అక్రమాలను ప్రశ్నిస్తూ గ్రామ గ్రామాన మాదిగలను చైతన్యం పరుస్తూ జాతీయ స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నడిపించిందన్నారు. ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటేనే సిగ్గు పడుతున్న వారు ఈ సమాజంలో నేడు గర్వంగా కులం పేరు చెప్పుకునే స్థాయికి ఎదిగారంటే ఇది మందకృష్ణ పుణ్యమేనన్నారు.

అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మల్లేష్ , నాయకులు మంగళారం శంకర్, గ్యార జంగయ్య, పల్లాటి సురేష్, యాదయ్య, ముత్యాల రాజు, చిత్రం గాలయ్య, మంగళారం నాగరాజు, బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై7): మండంలోని చిన్నా తూప్రా గ్రామానికి చెందిన దేశాల యాద మ్మ అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థిక పరిస్థితి బాగలేక చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు రాజుగొల్లూరిని సంప్రదించాగా ఆయన వేంటనే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెఎల్ఆర్‌ను కలసి సిఎం రిలిఫ్ పంఢ్‌ను అప్లయ్ చేయించారు. ఆదివారం మండలంలోని చిన్నతూప్రా గ్రామంలో లబ్ధిదారులకు సిఎం రిలిఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య పరిరక్షణకు సిఎం సహాయం నిధి దోహదపడుతుందని అన్నారు.